దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 152 | ది.17-9-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 152 | Date : 17-9-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# ఆధ్యాత్మిక, ఆర్థిక కేంద్రంగా తిరుపతి

## తిరుమల--తిరుపతిని పర్యావరణహిత నమూనా ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం: సీఎం చంద్రబాబు



**తిరుమల,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** తిరుపతి నగరాన్ని ఆధ్యాత్మిక, ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు తిరుమల--తిరుపతిని పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు అనుసంధానించేలా ఆకాశ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. ఇటీవల సేకరించిన 50 ఎకరాల స్థలంలో బహుళ అంతస్తుల వాహన నిల్వ కేంద్రం ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఉద్యోగుల ఇంటి స్థలాలకు మౌలిక వసతులు కల్పించేందుకు రూ.230 కోట్లు వ్యయం చేయనున్నట్లు చెప్పారు. తిరుపతిని వివిధ జాతీయ రహదారులతో అనుసంధానించేలా త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తిరుపతిని వివాహ వేడుకల ప్రత్యేక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. తిరుమలలో జరిగే కల్యాణాలకు ఉన్న విశిష్టతను దృష్టిలో ఉంచుకుని తిరుపతిలోనూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. తిరుమల--తిరుపతి ప్రాంతాన్ని సంపూర్ణ పర్యావరణ సమతుల్యతతో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు విద్యుత్ నిల్వ వ్యవస్థలను వినియోగించాలని, ప్రతి టీటీడీ భవనంపై సౌర విద్యుత్ పలకలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం సుమారు కోటి యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా, టీటీడీ వినియోగం 10 కోట్ల యూనిట్ల వరకు ఉందని తెలిపారు. ఉత్పత్తయ్యే వ్యర్థాలను పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థలోకి మళ్లించేలా చర్యలు తీసుకుని సంపూర్ణ వ్యర్థరహిత విధానం అమలు చేయాలని అన్నారు. ఎస్వీ అన్నదానం ట్రస్ట్‌కు సుమారు రూ.3,165 కోట్ల నిల్వ నిధి ఉందని, భవిష్యత్తులో భక్తులకు మరింత మెరుగైన అన్నప్రసాదాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రాణదానం ట్రస్ట్ ద్వారా వైద్య సేవలను విస్తరించడంతో పాటు స్విమ్స్, బర్డ్, రుయా, కేంద్ర ఆస్పత్రి, గుండె వైద్య సేవలను అనుసంధానించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. టీటీడీ విద్యాసంస్థల్లో, ముఖ్యంగా పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 'వృక్ష గోవిందం' కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని 65 ఆలయాలను ఎ, బి, సి తరగతులుగా విభజించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించినట్లు సీఎం తెలిపారు. శ్రీవారి ఆస్తులు, ఆభరణాలు, బంగారం, నిధులు, భూములకు సంబంధించిన వివరాలను అంతర్జాలంలో అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణంపై వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా వచ్చే ఏడాదికి సోమశిల, అనంతరం కండలేరు బాలాజీ సాగర్, కల్యాణి జలాశయాలకు నీటిని తరలించే చర్యలు చేపడతామని తెలిపారు. గతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో తిరుమల ఆలయాన్ని మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేసిన సీఎం, కల్యాణి జలాశయం నుంచి కేవలం 100 రోజుల్లో నీటి పైపుల మార్గం ఏర్పాటు చేసి తిరుమలకు నీటిని తరలించినట్లు వివరించారు.

# ప్రతి దశలోనూ.. రోగి భద్రత

- ఎన్‌సీడీ ద్వారా వ్యాధుల గుర్తింపు.. 'సంజీవని'తో నిరంతర వైద్యం
- మందుల భద్రత, సురక్షిత వైద్య విధానాలకు ప్రాధాన్యం
- సెప్టెంబరు 17న ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం
- ఆస్పత్రుల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- మంత్రి సత్యకుమార్ వెల్లడి



**అమరావతి, సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** రోగికి వైద్యం అందించడం ఎంత ముఖ్యమో.. ఆ వైద్యం వల్ల ఎలాంటి హాని కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వ్యాధిని ముందుగానే గుర్తించడం, సకాలంలో చికిత్స అందించడం, మందులను సురక్షితంగా వినియోగించడం, చికిత్స అనంతరం రోగి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా రోగి భద్రతను బలోపేతం చేయాలన్నారు. ఎన్‌సీడీ 4.0లో ఇప్పటికే 2.83 కోట్ల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా.. 59.38 లక్షల మందిలో అధిక రక్తపోటు, 48.32 లక్షల మందిలో మధుమేహం గుర్తించినట్లు తెలిపారు. వ్యాధి గుర్తించిన వారికి సకాలంలో వైద్యం అందేలా 'సంజీవని' ద్వారా సేవలను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 17 ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా మంత్రి బుధవారం ప్రకటన విడుదల చేశారు.

**ముందస్తు పరీక్షలతో వ్యాధి గుర్తింపు..** రక్తపోటు, మధుమేహంతో పాటు నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు పైబడిన వారికి ఎన్‌సీడీ 4.0 ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్యాన్సర్ పరీక్షల్లో అనుమానం ఉన్న వారిని తదుపరి పరీక్షలు, అవసరమైన చికిత్స కోసం పంపిస్తున్నామని చెప్పారు. వ్యాధి గుర్తించిన తర్వాత వైద్యం అందడంలో జాప్యం లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**'సంజీవని'తో నిరంతర వైద్యం..** పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు తేలిన తర్వాత రోగికి తదుపరి వైద్యం అందడంలో ఎలాంటి అంతరాయం ఉండకూడదన్నారు. 'సంజీవని' ద్వారా పరీక్షలు, చికిత్స, మందులు, తదుపరి పర్యవేక్షణ వంటి సేవలను అనుసంధానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్యం పొందేలా సేవలను కొనసాగించాలని సూచించారు. ప్రతి రోగి ఆరోగ్య వివరాలను డిజిటలీకరణ చేస్తున్నామని తెలిపారు. సంజీవని ద్వారా రోగులకు ఆరోగ్య భద్రత మరింత పెరుగుతుందని చెప్పారు.

**మందుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ..** రోగికి అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందడం చికిత్సలో కీలకమన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకునేలా రోగులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోగులు తాము గతంలో తీసుకున్న చికిత్స, ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలను వైద్యులకు స్పష్టంగా తెలియజేయాలని, సొంతంగా మందుల మోతాదును మార్చడం లేదా నిలిపివేయడం చేయకూడదని తెలిపారు.

IN THE COURT OF THE 12th Addl.District JUDGE AT VIJAYAWADA
E.P No. 37/2024
in O.S No. 486/2014
Between :-
Maganti Swaroopa and others. .......... DHRs
AND
Koneru Vijayalakshmi and others. ........JDRs
To,
1వ జె.డి.ఆర్,
కోనేరు విజయలక్ష్మి, భర్త శ్రీనివాసరావు, నివాసం: డి. నెం: 74-12/1-4, ఫ్లాట్ నెం: 34, న్యూ ఆర్.టి.సి కాలనీ, పటమట, విజయవాడ.
పై నెంబరు ఇ.పిలో 1వ జె.డి.ఆర్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొనకుండా తిప్పిపంపిన కారణంగా కోర్టువారు ఈ న్యూస్ పేపరు ద్వారా తెలియజేయవలసినదిగా ది. 01-10-2026 నకు వాయిదా వేసినారు.. సదరు వాయిదా రోజున ఉదయం 10.30లకు మీరు స్వయంగాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై తమకు ఏవైన ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానం చేయుదురని ఇందు మూలంగా తెలియజేయడ మైనది.
శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా తేది 01-10-2026
ఇట్లు : నర్రా నాగేశ్వరరావు,
నర్రా గాయత్రి,
నర్రా నగేష్ కుమార్
న్యాయవాదులు, విజయవాడ-8
Vijayawada,
Dt:16-09-2026.

GENERAL NOTICE
IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION): AT VIJAYAWADA.
O.S.No. 903 of 2024.
Between:
State Bank of India,
Satyanarayanapuram Branch,
Represented by its Chief Manager,
Satyanarayanapuram, Vijayawada.
-------Plaintiff.
And
Smt.Kunda Malleshwari.
-------Defendant.
To:
Smt.Kunda Malleshwari,
W/o Prasada Rao,
Near: Saibaba Temple,
VIJAYAWADA.
Please take notice that the above SUIT was filed by the Plaintiff Bank against you for the recovery of the loan amount due under the loan account and the same is stands posted for your appearance on 28.09.2026 at 10.30 AM and to answer the same.
If no appearance is made by yourself, on your behalf, your pleader, in this suit on the date and day mentioned hereunder, it will be heard and decided in your absence.
Hearing date: 28.09.2026.
//By Order of the Court//
CH.MARKONDAIAH
B.A.,LL.M.,
Advocate for the Plaintiff.
Vijayawada
Dated: 16-09.2026.

IN THE COURT OF VIII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT VIJAYAWADA
I.A. NO. 941 OF 2025 IN O.S. NO. 172 OF 2025
Between :
1. Ms. Sambhangi Varna
2. Ms. Sambhangi Srija
Represented by their GPA Holder
and Father Sambhangi Rambabu ------Petitioners/Plaintiffs
And
1. Chintala Ravi Kumar
2. Chintala Nagamani ------Respondents/Defendants
3. AU Small Finance Bank Ltd.,
Vijayawada ------Proforma Defendant
To
1. Chintala Ravi Kumar,Son of Rama Rao
2. Smt. Chintala Nagamani, Wife of Ravi Kumar,
Both Residents of D.No. 21-10/3-99, 3rd Lane, Sri Nagar Colony, Satyanarayanapuram, Vijayawada 520 011.
Please take notice that the Petitioners/Plaintiffs filed the above petition against you and the same is posted to 12.10.2026 for your appearance. Therefore, you are hereby required to appear before the Honourable Court on 12.10.2026 at 10-30 a.m. either in person or through your Advocate, otherwise the matter will be heard and decide in your absence.
// BY ORDER OF THE COURT //
VENKAT S.P.M., K. RAMAKRISHNA,
ADVOCATES
FLAT NO. GF-2, A B PLAZA, PURNACHANDRA NAGAR
VIJAYAWADA 520 013 A.P. MOBILE NO. 9346185636
VIJAYAWADA
DT. 15-9-2026

# కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ

## 30 రోజుల్లో నివేదిక రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

- ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ
- నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. అదే సమయంలో, ఎల్బీనగర్ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సుమారు 9,500 మందికి త్వరలోనే శుభవార్త అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ విముక్తి పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి : మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**హైదరాబాద్,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎందరో మహనీయులు త్యాగాలు, బలిదానాలు చేశారని, వారి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై, ఇక్కడి ప్రజలు స్వేచ్ఛను పొందిన సెప్టెంబర్ 17వ తేదీ ప్రాధాన్యతను, చారిత్రక నేపథ్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుండటం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) రెండు రోజుల ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ సంస్థానంలో ప్రజలపై జరిగిన దమనకాండ, నిజాం వ్యతిరేక పోరాటంలో సమరయోధుల పాత్ర, భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం వరకు జరిగిన ప్రధాన సంఘటనలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను బుధవారం బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావుతో కలిసి ఆయన ఫొటో ప్రదర్శనను పరిశీలించారు. హైదరాబాద్ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వారి చరిత్ర, త్యాగాలను వివరిస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేసిన సీబీసీని ఆయన అభినందించారు. ఈ ప్రదర్శనను ప్రతి విద్యార్థి తప్పక చూడాలని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. హైదరాబాద్ విముక్తి పోరాటాన్ని గుర్తుచేస్తూ, నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా కులమతాలకు అతీతంగా పోరాడారని బండారు దత్తాత్రేయ అన్నారు. ప్రజల వేషభాషలు, సంస్కృతి, సంప్రదాయాలపై నిజాం సాగించిన అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల చరిత్ర పట్ల మనమంతా గర్వపడాలని పేర్కొన్నారు. అంతకుముందు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, వందేమాతరం నినాదం చేసినందుకు జైలులో పెట్టడం, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు కాల్చి చంపడం వంటి దారుణ ఘటనలు నిజాం పాలనలో చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు.

# ఆయిల్ పామ్‌తో రైతులకు దీర్ఘకాలిక ఆర్థిక భరోసా

## అంతర్ పంటలతో అదనపు ఆదాయం పొందాలి -- మంత్రి కొలుసు పార్థసారథి



**ఆగిరిపల్లి,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం, ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో బుధవారం జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటల నుంచి వాణిజ్య పంటల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలికంగా స్థిరమైన, అధిక నికర ఆదాయం పొందవచ్చన్నారు. మొక్కలు నాటిన నాలుగో ఏడాది నుంచి దిగుబడి ప్రారంభమై సుమారు 30 ఏళ్ల వంటకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ఈ మధ్యకాలంలో అంతర్ పంటలు సాగు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఏలూరు జిల్లాలో 52 వేల మంది రైతులు సుమారు 1.60 లక్షల ఎకరాల్లో, నూజివీడు నియోజకవర్గంలో 8 వేల మంది రైతులు 22,965 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఒక హెక్టారుకు నాలుగేళ్లలో రూ.71 వేల వంటకు కూటమి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందన్నారు. జిల్లాలో సుమారు 7 లక్షల ఆయిల్ పామ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2024-25, 2025-26 సంవత్సరాల్లో జిల్లాలో 22,227 మంది రైతులకు 53,600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు రూ.34.24 కోట్ల రాయితీ మంజూరు చేసినట్లు వెల్లడించారు. వంటనూనెల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు దేశంలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహకారం, రాయితీలు అందించేందుకు ఉద్యాన శాఖతో పాటు ఆయిల్‌ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్, నవభారత్, పతాంజలి వంటి సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, సబ్సిడీపై అందిస్తున్న ఆధునిక వ్యవసాయ యంత్రాల స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఆయిల్ పామ్ సాగులో ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులను జ్ఞాపికలు, శాలువాలతో సన్మానించారు.

IN THE COURT OF VIII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT VIJAYAWADA
O.S. NO. 172 OF 2025
Between :
1. Ms. Sambhangi Varna
2. Ms. Sambhangi Srija
Represented by their GPA Holder
and Father Sambhangi Rambabu ------Plaintiffs
And
1. Chintala Ravi Kumar
2. Chintala Nagamani ------Defendants
3. AU Small Finance Bank Ltd.,
Vijayawada ------Proforma Defendant
To
1. Chintala Ravi Kumar, Son of Rama Rao
2. Smt. Chintala Nagamani, Wife of Ravi Kumar,
Both Residents of D.No. 21-10/3-99, 3rd Lane, Sri Nagar Colony, Satyanarayanapuram,Vijayawada 520 011.
Please take notice that the Plaintiffs filed the above suit against you and the same is posted to 12.10.2026 for your appearance. Therefore, you are hereby required to appear before the Honourable Court on 12.10.2026 at 10-30 a.m. either in person or through your Advocate, otherwise the matter will be heard and decide in your absence.
// BY ORDER OF THE COURT //
VENKAT S.P.M., K. RAMAKRISHNA,
ADVOCATES
FLAT NO. GF-2, A B PLAZA, PURNACHANDRA NAGAR
VIJAYAWADA 520 013 A.P. MOBILE NO. 9346185636
VIJAYAWADA
DT. 15-9-2026

# చిన్నశేష వాహనసేవలో కనువిందు చేసిన కళా వైభవం

- 9 రాష్ట్రాల నుంచి 20 కళాబృందాలు.. 539 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు



**తిరుమల,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం జరిగిన చిన్నశేష వాహనసేవ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ మలయప్పస్వామివారు చిన్నశేష వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. వాహనసేవకు ముందు వివిధ ప్రాంతాలకు చెందిన కళాబృందాలు తమ సంప్రదాయ కళారూపాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాల్లో 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల కళాకారులు తమ ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని తిరుమలలో ఆవిష్కరించారు. శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల కళాకారులు దేవేరులతో చిన్నశేష వాహనం, భరతనాట్యం, ఒడిశీ, గరగాటం తదితర కళారూపాలను ప్రదర్శించారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ):ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఐదుగురు మహిళా లబ్ధిదారులకు రూ.50 వేల చొప్పున మొత్తం రూ.2.50 లక్షల విలువైన చెక్కులను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయడమే పథకం లక్ష్యమన్నారు.అదేవిధంగా తుర్క కాశా మైనారిటీలకు స్టోన్ కటింగ్ జనరేటర్లు, టూల్ కిట్లను పంపిణీ చేశారు.వీటితో శ్రమ, సమయం తగ్గి ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పోతుల రాజేందర్, కాశీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..... అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం





శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ):అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓజోన్, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు పి. అనుపమ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎర్త్, అట్మాస్ఫియరిక్ సైన్సెస్ ఆచార్య జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి జీవరాశులను ఓజోన్ పొర రక్షిస్తుందని తెలిపారు.ఓజోన్ పరిరక్షణతో పాటు మొక్కలు పెంచడం,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ఓజోన్ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సరిత, శ్రీకాంత్, అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ లో వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు.

"అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్.



కూకట్ పల్లి, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ):వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ లో వివిధ మండపాల వద్ద జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి కలగాలని శ్రీ వినాయక స్వామిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా క్రమశిక్షణతో జరుపుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వినాయక మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా పద్మావతి ప్లాజాలో అన్నదానం



కూకట్‌పల్లి,సెప్టెంబర్16(వార్తా ప్రభ):వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.పద్మావతి ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, రాజేష్--బాంబే డైయింగ్ వారి సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యాపారులు పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు.వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# పాపారాయుడు నగర్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



కూకట్ పల్లి,సెప్టెంబర్16(వార్తా ప్రభ): పాపారాయుడు నగర్‌లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొలిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వినాయక చవితి వేడుకల్లో భాగంగా కాలనీ ప్రజలందరూ ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాపారాయుడు నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకట్రావు,సిహెచ్ నర్సింగరావు,ఉదయ్ రావు, రవీందర్ రావు,అరుణ్ రావు, తిరుపతిరావు, కిషన్ రావు, రాజశేఖర్, కిషోర్,లోకేష్, ప్రవీణ్, సంతోష్,భాస్కర్ రావు, కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పేట్‌బషీరాబాద్, జీడిమెట్లలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

- వివిధ మండపాల్లో పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కుంట సిద్దిరాములు
- భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన స్థానిక సంఘాలు, కాలనీవాసులు






పేట్‌బషీరాబాద్/జీడిమెట్ల, సెప్టెంబర్ 16, (వార్తాప్రభ) : వినాయక నవరాత్రులను పురస్కరించుకుని పేట్‌బషీరాబాద్, జీడిమెట్ల పరిసర ప్రాంతాల్లోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ నాయకుడు కుంట సిద్దిరాములు ముఖ్య అతిథిగా పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. 287 పేట్‌బషీరాబాద్ పరిధిలోని అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణేష్ మండపాన్ని కుంట సిద్దిరాములు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ వినీత్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ టి. రాజేశ్వర్, బ్యాంక్ కాలనీ ప్రెసిడెంట్ గంధం సుధాకర్ గౌడ్‌లతో కలిసి అనిల్ గౌడ్ ఏర్పాటు చేసిన మండపాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. అలాగే మీనాక్షి కాలనీలోనూ గణపతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీడిమెట్లలో ఆటో డ్రైవర్లు వెంకటేష్, వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్దిరాములు, బచ్చు జ్ఞానేశ్వర్, పోగు సమ్మయ్య నేత, అనిల్ గౌడ్, మస్కూరి పద్మ, విజయ, కృష్ణవేణి, కవిత పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు. అనంతరం వెన్నెలగడ్డ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నివాసం వద్ద నిర్వహించిన గణపతి పూజలు, అన్నదాన వితరణలో కుంట సిద్దిరాములు, బచ్చు జ్ఞానేశ్వర్, పోగు సమ్మయ్య నేతలతో పాటు కాలనీ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ జ్యువెలర్స్ లో "చోరీ" ని ఛేదించిన పోలీసులు




శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ):చందానగర్ గౌతమినగర్ లోని శ్రీ బాలాజీ జ్యువెల్లర్స్‌లో తాళాలు పగులగొట్టి ఆభరణాలు చోరీ చేసిన కేసును చందానగర్ పోలీసులు ఛేదించారు.నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి 59.220 గ్రాముల కరిగించిన బంగారు బార్, సుమారు 2 కిలోల వెండి పట్టీలను స్వాధీనం చేసుకున్నారు.జూలై 31 అర్ధరాత్రి నుంచి ఆగస్టు 1 మధ్య నిందితులు దుకాణం వెనుక గోడకు ఉన్న ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తొలగించి, గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించారు.స్టోరేజ్ రూమ్ తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు.కేసు దర్యాప్తులో భాగంగా సుమారు 500 సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి నిందితులను పోలీసులు గుర్తించారు.మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో నిందితులు ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లగా.. మరో చోరీ కేసులో గ్వాలియర్ పోలీసులు వారిని ముందే అరెస్ట్ చేసినట్లు తెలిసింది.దీంతో పీటీ వారెంట్ల ద్వారా చందానగర్ పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు.విచారణలో చోరీ సొత్తును భింద్ జిల్లా కథా గ్రామంలోని ఏ3 అతుల్ శర్మ ఇంట్లో దాచినట్లు వెల్లడించారు.సెప్టెంబర్ 13న అక్కడ సోదాలు నిర్వహించి బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నారు.మరో కిలో వెండిని ఆశిష్ అనే వ్యక్తికి విక్రయించినట్లు నిందితులు చెప్పడంతో అతడి కోసం గాలిస్తున్నారు.ఏసీపీ సీహెచ్.వై.శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు ఎ.శ్రీధర్ కుమార్, కె. ప్రదీప్ కుమార్,డిటెక్టివ్ క్రైమ్, సీసీఎస్ సిబ్బంది కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించారు.నిందితులను సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# పద్మనగర్ ఫేజ్-1 తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

- జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి
- శాశ్వత పరిష్కారానికి పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16, (వార్తాప్రభ) : పద్మనగర్ ఫేజ్-1 కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ (ఐఏఎస్)కు ఆయన కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడారు. కాలనీలో మంచినీటి సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారి దృష్టికి తెచ్చారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరాయంగా తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. తాగునీటి కొరతను అధిగమించేందుకు నూతనంగా చేపట్టాల్సిన పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా సంబంధిత యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను మెరుగుపరుస్తామని జలమండలి అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కానుమోలుకు ఆర్థిక సేవల కొత్త చిరునామా

## పల్లె ఆర్థికాభివృద్ధికి బ్యాంకు అండ



హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 16(వార్తాప్రభ) గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఈ శాఖ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుకు 1364వ శాఖ కాగా, గుడివాడ ప్రాంతీయ కార్యాలయ పరిధిలో 50వ శాఖగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక సమ్మిళితత్వం ఎంతో అవసరమన్నారు. వాణిజ్య బ్యాంకులు సేవలు అందించేందుకు వెనుకాడే మారుమూల ప్రాంతాల్లోనూ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు శాఖలను ఏర్పాటు చేసి ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో కానుమోలులో నూతన శాఖ ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు.కానుమోలు, పరిసర గ్రామాల రైతులు, ప్రజలకు ఈ శాఖ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకులో పొదుపు చేయడంతో పాటు అందుబాటులో ఉన్న వివిధ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయం, చిన్నతరహా వ్యాపారాలు, ఇతర ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకు రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.గ్రామీణ ప్రజలకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడం ద్వారా స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ఊతమివ్వాలని బ్యాంకు అధికారులకు సూచించారు. నూతన శాఖ ఏర్పాటుకు కృషి చేసిన బ్యాంకు కార్యవర్గం, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ విజయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ తట్టి అర్జునరావు, కానుమోలు పీఏసీఎస్ చైర్మన్ దన్నే దుర్గారావు, ఏపీ గ్రామీణ బ్యాంకు చీఫ్ రిస్క్ ఆఫీసర్ ఎం. అరుణ్ కుమార్, జనరల్ మేనేజర్ జె. జుమ్మిలాల్ మురళీలాల్, ప్రాంతీయ మేనేజర్ కె. ఆంజనేయులు, శాఖ మేనేజర్ శరణ్య, క్యాషియర్ సురేష్, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు చింతల వెంకట శివ అప్పారావు, భవన యజమాని నందూరి సత్య వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## బీసీ గురుకుల ఎంజేపీ గురుకులంలో గణనాథుడికి పూజలు

విగ్రహధాతను సన్మానించిన ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి



పఠాన్ చెరు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్ల గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి, అధ్యాపకులు ఉపాధ్యాయులు, ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్రవంతి, విగ్రహదాత అయిన ఇంద్రేశం మున్సిపాలిటీ, చిన్న కంజర్ల 1వ వార్డు కౌన్సిలర్, మల్లేపల్లి శ్రీనివాస్ ను అధ్యాపకులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ.. విగ్నేశ్వరుని ఆశీస్సులు విద్యార్థుల పైన ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖ లక్ష్మి, అనిల్ కుమార్, డిప్యూటీ వార్డెన్, రాజస్వామి, ఉపాధ్యాయులకు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌నగర్‌లో డ్రైనేజీ గుంతలతో ప్రజలకు అవస్థలు

వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతున్న రహదారులు - చిన్నారుల భద్రతపై ఆందోళన.





కూకట్ పల్లి, సెప్టెంబర్16(వార్తా ప్రభ):మూసాపేట పరిధిలోని భారత్‌నగర్ ఈడబ్ల్యూహెచ్ఎస్ 727 ప్రాంతంలో డ్రైనేజీ సమస్యలు, రహదారిపై ఏర్పడిన గుంతలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు చేరడంతో అవి కనిపించకపోవడం వల్ల వాహనదారులు,పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ప్రత్యేకంగా చిన్నపిల్లలు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్ చుట్టూ రహదారి దెబ్బతినడంతో పాటు పక్కనే పెద్ద గుంత ఏర్పడిన దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఈ సమస్యపై కాలనీకి చెందిన అభిలాష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని, వర్షాకాలంలో మరిన్ని ప్రమాదాలు జరగకుండా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కూన శ్రీశైలం గౌడ్‌కు వినాయక చవితి పూజల ఆహ్వానం

నివాసంలో ఆహ్వాన పత్రికలు అందజేసిన మండపాల నిర్వాహకులు

పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16, (వార్తాప్రభ) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. షాపూర్ నగర్‌లోని కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో బుధవారం వివిధ ప్రాంతాలకు చెందిన వినాయక మండపాల నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ తమ కాలనీలు, బస్తీలలో కొలువుదీరే గణనాథుడి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరుతూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ ఆహ్వానానికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పలు ఉత్సవ కమిటీల సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వినాయక పూజా కార్యక్రమం

కామారెడ్డి,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ)కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సంపాదకీయం

## పాన్ ఐఐటీ అల్యూమ్ని.. ఏపీ కోసం చంద్రబాబు టెక్ వ్యూహం

ఏపీని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనేక వ్యూహాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సరికొత్త పారిశ్రామిక విధానాలతో లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తోంది. మరోవైపు టెక్నాలజీ ద్వారా ఎకానమీని పెంచుకోవాలని ప్లాన్ చేస్తోందని అంటున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం నుంచి స్పీడ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మారిన ప్రభుత్వం ఇప్పుడు మరో సరికొత్త వ్యూహాన్ని రచించింది. వచ్చేనెల 3న విజయవాడలో పాన్ ఐఐటీ అల్యూమ్ని సదస్సు నిర్వహించడం ద్వారా ఆధునిక టెక్ పరిశ్రమలు, అనుబంధ రంగాలలో పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. ఈ సదస్సు కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించిన ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న టెక్ నిపుణులు, ఐఐటీయన్లను ఆహ్వానిస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ వ్యూహంపై అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రాన్ని అత్యాధునిక సాంకేతిక రంగానికి కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా అక్టోబరు 3న 'పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సదస్సు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. స్వర్ణాంధ్ర టు వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనే ధ్యేయంగా సదస్సును రూపొందించారు. విజయవాడలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. పాన్ ఐఐటీ అల్యూమ్ని ఇండియా సంస్థ దేశవ్యాప్తంగా వివిధ నగరాలలో సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, ప్రభుత్వ-పరిశ్రమల భాగస్వామ్యం కోసం ఇలాంటి సదస్సులను, గ్లోబల్ సమ్మిట్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తోంది. గతంలో బెంగళూరు, ముంబై నగరాలలో 'పాన్ ఐఐటీ వరల్డ్ ఆఫ్ టెక్నాలజీ' పేరిట భారీ సాంకేతిక సదస్సులను నిర్వహించి, స్టార్టప్‌లు, పరిశ్రమల అనుసంధానానికి పెద్దపీట వేసినట్లు చెబుతున్నారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడానికి ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఇవే కాకుండా ఢిల్లీ, హైదరాబాద్, గౌహతి వంటి ప్రాంతాలలో కూడా కృత్రిమ మేధస్సు , టెక్నాలజీ ఆధారిత వృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరిగాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డీప్ టెక్ వంటి ఆధునిక టెక్నాలజీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్న ప్రభుత్వం విజయవాడలో కూడా జాతీయస్థాయి సదస్సు నిర్వహణకు ప్రణాళిక రూపొందించిందని చెబుతున్నారు. రాష్ట్రంలో నిర్వహించనున్న ఈ సదస్సు ప్రత్యేకించి రాష్ట్ర స్థాయి డీప్‌టెక్ ఎకోసిస్టమ్‌ను పటిష్టం చేయడంతోపాటు గ్లోబల్ ఐఐటీ నెట్‌వర్క్‌ను స్థానిక యువతకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో డీప్‌టెక్ రంగాన్ని ప్రోత్సహించడం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీస్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, డిఫెన్స్, అగ్రిటెక్, బయోటెక్నాలజీ వంటి సంక్లిష్టమైన, శాస్త్రీయ ఆధారిత సాంకేతికతలలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం, ఐఐటీ నిపుణులు, పారిశ్రామిక దిగ్గజాలు కలిసి పనిచేసేలా ఒక బలమైన వేదికను సృష్టించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వివరిస్తున్నారు. ఈ సదస్సు నిర్వహణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు, పారిశ్రామిక రంగానికి గణనీయమైన ప్రయోజనాలు చేకూరుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ దిగ్గజాలు, వెంచర్ క్యాపిటలిస్టులు, ఐఐటీ పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరడం ద్వారా రాష్ట్రానికి భారీ ఎత్తున డీప్‌టెక్ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది రాష్ట్రంలోని పారిశ్రామిక స్వరూపాన్నే పూర్తిగా మార్చివేయగలదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా స్థానిక యువతను తీర్చిదిద్దడం జరుగుతుందని చెబుతున్నారు. గ్లోబల్ ఐఐటీ మెంటర్ నెట్‌వర్క్ ద్వారా రాష్ట్రంలోని టెకీలు, నూతన స్టార్టప్‌లకు అంతర్జాతీయ స్థాయి మార్గదర్శకత్వం లభిస్తుందని అంటున్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశాలు పెరుగుతాయంటున్నారు. రాష్ట్రంలో 'పాన్ ఐఐటీ అమరావతి కౌన్సిల్' ఏర్పాటు ద్వారా నూతన ఆవిష్కరణలకు ఆర్థిక సహాయం, సాంకేతిక సహకారం లభిస్తుందని అంటున్నారు. మొత్తంగా చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 'స్వర్ణాంధ్ర-2047' ఆర్థిక ప్రగతి లక్ష్యాలను చేరుకోవడానికి ఈ సదస్సు ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతికతను జోడించడం ద్వారా వ్యవసాయం, వైద్యం, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకత పెరిగి, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

## వినాయక చవితి సంప్రదాయ బద్ధంగా జరపడం ఆదర్శనీయం

**వెస్ట్ జోన్ ఏ సీ పీ దుర్గారావు**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** వాతావరణ కాలుష్య రహితంగా, సంప్రదాయ బద్ధంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించడం ఆదర్శనీయమని వెస్ట్ జోన్ ఏ సీ పీ దుర్గారావు అన్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సీ వీ ఆర్ ఫ్లై ఓవర్ పక్కన వున్న పోతిన చిన్నా నగర్ లో ఉన్న అస్త్ర అపార్ట్మెంట్ సెల్లారులో జరుగుతున్న వినాయక చవితి పూజల్లో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం వినాయక నిమజ్జనం సందర్భంగా సెల్లారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ ని ఏ సీ పీ దుర్గారావు, కొత్తపేట పోలీస్ స్టేషన్ సీ ఐ సీ హెచ్చి కొండలరావు లు ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏ సీ పీ ని, సీ ఐ ని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అస్త్ర అపార్ట్మెంట్ పలువురు దంపతులు చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వాంచారు. అనంతరం భారీయత్తు వూరేగింపుగా గణేష్ నిమజ్జనం జరిగింది.

# నగరాల కార్పొరేషన్ చైర్మన్ నియామకం కోసం ఆమరణ దీక్ష

● క్షీణిస్తున్న బాయన బాబ్జి ఆరోగ్యం ● దీక్షా శిబిరాన్ని సందర్శించి పరామర్శించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ● న్యాయపరమైన డిమాండ్‌ను కూడా తీర్చలేని కూటమి ప్రభుత్వంపై వెలంపల్లి ఫైర్ ● "ఇదేనా నగరాల కులస్తులకు మీరిచ్చే గౌరవం?" అని సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో నగరాల కమ్యూనిటీ కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలన్న న్యాయబద్ధమైన డిమాండ్‌తో బ్రాహ్మణ వీధిలోని నగరాల రామాలయం ఎదురుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులు బాయన బాబ్జీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతోంది. రోజుల తరబడి ఆహార పానీయాలు విసర్జించి నిరసన తెలుపుతుండటంతో ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి బాబ్జీ గారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, రోజురోజుకూ బలం క్షీణిస్తుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాబ్జీ గారి ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ముమ్మాటికీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేసారుఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వర్గానికి చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కుల కోసం ఆమరణ దీక్షలు చేయాల్సి రావడం కూటమి ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ట అని మండిపడ్డారు. నగరాల కార్పొరేషన్ గత చైర్మన్ మరణించి ఏడాది గడుస్తున్నా, నూతన చైర్మన్‌ను నియమించాలన్న కనీస న్యాయపరమైన డిమాండ్‌ను కూడా తీర్చలేని దుస్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. రోజులు గడుస్తున్నా పాలకుల్లో కనీస చలనం లేకపోవడం, దీక్షా శిబిరం వైపు కన్నెత్తి చూడకపోవడం వారి నియంతృత్వ ధోరణిని తేటతెల్లం చేస్తోందని ఫైర్ అయ్యారు."నగరాల కులస్తులకు మీరిచ్చే గౌరవం ఇదేనా?" అంటూ చంద్రబాబు సర్కార్‌ను వెలంపల్లి శ్రీనివాసరావు నిలదీశారు. ఎన్నికల ముందు బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటామని కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి నాయకులు, తీరా అధికారంలోకి వచ్చాక నగరాల సామాజిక వర్గాన్ని నిలువునా మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస ప్రాతినిధ్యం కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం వెన్నుపోటు రాజకీయాల్లో భాగమేనని దుయ్యబట్టారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నగరాల వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మేయర్, దేవస్థానాల డైరెక్టర్ల పదవులు ఇచ్చి రాజకీయంగా పెద్దపీట వేశారని గుర్తుచేశారు. కూటమి సర్కార్ మొండివైఖరి వీడి వెంటనే స్పందించాలని, బాబ్జీ ఆరోగ్య పరిస్థితి విషమించకముందే నగరాల కార్పొరేషన్‌కు చైర్మన్‌ను ప్రకటించాలని వెలంపల్లి డిమాండ్ చేశారు. బాబ్జీ గారి ప్రాణాలకు ఏమైనా జరిగితే అందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నగరాల వర్గానికి న్యాయం జరిగే వరకు వారి వెన్నంటే ఉండి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు, నగరాల సంఘ ప్రతినిధులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 16:(వార్త ప్రభ ప్రతినిధి)** ఓజోన్ పొర పరిరక్షణ అనేది ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు మాత్రమే చేపట్టాల్సిన బాధ్యత కాదని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కృష్ణా యూనివర్శిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ స్టడీస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.ఎ.వి.ఎ.ఎస్.ఎన్ మారుతి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మారుతి మాట్లాడుతూ భూమిని సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించడంలో ఓజోన్ పొర అత్యంత కీలకమైన రక్షణ కవచంగా పనిచేస్తుందని తెలిపారు. ఓజోన్ పొర దెబ్బతినడం వల్ల మానవ ఆరోగ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థలు, వృక్షజాలం, జంతుజాలంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉందని వివరించారు. విద్యార్థులు ఓజోన్ పొర ప్రాధాన్యతను తెలుసుకుని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలో కూడా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఓజోన్ పొరను దెబ్బతీసే పదార్థాల వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణహిత జీవన విధానాలను అవలంబించడం, ప్రకృతి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జీ . కృష్ణవేణి మాట్లాడుతూ అనాలోచితంగా చేసే పనుల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, సహజ సిద్ధ వనరులను జాగ్రత్తగా వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ, కాలుష్యాన్ని నివారించేలా సురక్షితమైన మరియు పర్యావరణహితమైన రసాయన ప్రక్రియలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. స్థిరమైన అభివృద్ధి సాధనలో గ్రీన్ కెమిస్ట్రీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విభాగాధిపతి డాక్టర్ ఓ.శైలజ, అధ్యాపకులు డాక్టర్ టి.భాగ్యకుమార్, కె.పి.టి విజయభాస్కర్, డాక్టర్ కె.కిరణ్ కుమార్, కె.స్వాతి, ఎల్.మౌనిక, డాక్టర్ సిహెచ్.సాయిరత్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో స్వచ్ఛత సేవా కార్యక్రమంపై శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, సెప్టెంబర్ 17, 2026 నుంచి అక్టోబర్ 17, 2026 వరకు నిర్వహించనున్న స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెల రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛత సేవా కార్యక్రమం ద్వారా నగరంలోని ప్రతి ప్రాంతంలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి స్వచ్ఛతను ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమం ఒక ప్రత్యేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, స్వచ్ఛత పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. నగరాన్ని మరింత పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, పర్యవేక్షణ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కమిషనర్లు శ్రీనివాస్, ప్రభుదాస్, షమ్మీ, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ లో ఎంఎస్ఆర్ విద్యార్థుల సత్తా




**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 16:(వార్త ప్రభ ప్రతినిధి** నగర కొత్తపేటలోని సీబీఎస్ఈ అనుబంధ మద్ది సుబ్బారావు ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల (ఎంఎస్ఆర్) విద్యార్థులు క్రీడా రంగంలో సత్తా చాటారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించి పాఠశాలకు, విజయవాడ నగరానికి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రెసిడెంట్ మద్ది సుబ్బారావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయిలోనూ రాణించగలరని అన్నారు. చదువుతోపాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గోనుగుంట రామారావు మాట్లాడుతూ.. ఎంఎస్ఆర్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించడం పాఠశాలకే కాకుండా మొత్తం విద్యాసంస్థల కమిటీకి గర్వకారణమన్నారు. కమిటీ ఉపాధ్యక్షులు సేగు రామకృష్ణ, కోశాధికారి జల్లూరి నాగ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.... పాఠశాల ప్రిన్సిపాల్ పి.పద్మజ మాట్లాడుతూ క్రీడల్లో సాధించిన విజయాలు విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలకు మార్గం సుగమం చేస్తాయని అన్నారు. విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, ఇతర విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడలు, విద్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జూలై 11, 12 తేదీల్లో జరిగిన 3వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ మహిళల వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఎంఎస్ఆర్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి విద్యార్థి పి. కుసుమిక 84 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించగా, 8వ తరగతి విద్యార్థిని పి. అనూష 69 కిలోల విభాగంలో బెంచ్‌ప్రెస్‌లో స్వర్ణ పతకం, 9వ తరగతి విద్యార్థిని వై. వైష్ణవి 69 కిలోల విభాగంలో డెడ్‌లిఫ్ట్‌లో స్వర్ణ పతకం సాధించారు. ఈ ప్రతిభ ఆధారంగా ముగ్గురూ సెప్టెంబరు 8 నుంచి 11 వరకు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించారు. జాతీయ స్థాయిలోనూ తమ ప్రతిభను చాటుతూ కుసుమిక , అనూష, వైష్ణవి తమ తమ విభాగాల్లో రజత పతకాలు సాధించారు. విజేతలను, వ్యాయామ ఉపాధ్యాయులు రామ్ లను పాఠశాల యాజమాన్యం, కమిటీ ప్రతినిధులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పోలవరం కాలువ గణేష్ నిమజ్జనం ప్రాంతాన్ని పరిశీలించిన కొత్తపేట సీ ఐ కొండలరావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఈ ఏడాది గణేష్ నిమజ్జనం భక్తులకూ పోలీస్ లకు ఇబ్బంది కరంగా మారుతుంది. వర్షభావం వల్ల కృష్ణా నది దిగువన నీరు కరువై నిమజ్జనం ప్రశ్నర్థకంగా మారింది. దాంతో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తలో దారి వెతుక్కోవాల్సి వచ్చింది. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రూరల్ ప్రాంతలో ఉన్న ఊర్లులో జరిగే గణేష్ నిమజ్జనంకి పోలవరం కాలువే దారి చూపుతోంది. దాంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కొత్తపేట సీ ఐ కొండలరావు పోలవరం కాలువ పక్కన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ నిమజ్జనం చేసేవారికి తగిన జాగ్రత్తలు వివరించారు. ఎంతమంది ఇక్కడ నిమజ్జనం చేస్తారో వివరాలు ఆరా తీశారు. తమ సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

## స్వర్గపురిలో పచ్చదనం, పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** స్వర్గపురిలో పచ్చదనం పెంచి, పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంకలోని స్వర్గపురిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్వర్గపురిలోని మౌలిక వసతులు, పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, స్నానపు గదులు తదితర సౌకర్యాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ స్వర్గపురిలో వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని వసతులను సమకూర్చాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, స్నానపు గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, వాటి నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్వర్గపురి పరిసరాల్లో గ్రీనరీని మరింత పెంచాలని, స్వర్గపురిలో వసతుల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమీ, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణమూర్తి, రామారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నోలో ఒక ఏడాది ఎం ఏ డెవలప్మెంట్ స్టడీస్ కోర్స్ ప్రారంభం

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో ) జూలై 2026 విద్యా సంవత్సరం 'వన్-ఇయర్ ఎంఏ ఇన్ డెవలప్‌మెంట్ స్టడీస్' కోర్సును ప్రారంభించినట్లు ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె సుమలత బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కోర్సులో నాలుగు సంవత్సరాలు డిగ్రీ పూర్తి చేసిన అగ్రికల్చర్, మెడిసిన్, వెటర్నరీ సైన్స్, ఇంజనీరింగ్ తదితర కోర్సులు చేసిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే ఒక సంవత్సర కాలంలో మాస్టర్స్ డిగ్రీ కోర్స్ ని పూర్తి చేసుకోవచ్చని తెలియజేశారు. కోర్స్ ఫీజు 8000 రూపాయలు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుఈ కోర్సుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసంప్రోగ్రామ్ కోఆర్డినేటర్ప్రొఫెసర్ పి.వి.కె. శశిధర్ 9910050413 ఫోన్ నెంబర్ ద్వారా గాని లేదా కొత్తపేటలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రంను నేరుగా గాని లేదా ఫోన్ 0866- 256 5959 సంప్రదించాలని కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 30 వరకు సమయం ఉందని తెలిపారు.

## వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమానికి ఎం.ఆర్.ఓ. మద్దతు



**విస్సన్నపేట సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ పరిధిలో రాష్ట్రవ్యాప్త వీఆర్ఏ సమస్యల పరిష్కారానికి ఏపీ వీఆర్ఏల సంఘ జాయింట్ యాక్షన్ కమిటీ సహాయ నిరాకరణ ఉద్యమంనకు ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి మరియు కార్యాలయ సిబ్బంది మద్దతు తెలిపారు. పే స్కేలు పెంచాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని ,అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలని ,కారుణ్య నియామకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే కార్యక్రమానికి సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు.

## తల్లిదండ్రులు వేల్పులు

తల్లిదండ్రుల సేవలో
అమూల్యమైన ప్రేమలో
దీవెనలే కోకొల్లలు
వారు చూపే త్రోవలో
కన్నవారి బోధనలో
వారు చెప్పు పలుకులలో
మంచి ఎంతో ఉన్నది
వారిలోని త్యాగంలో
వారు పడే కష్టంలో
అనిశం ఆరాటంలో
కన్పిస్తుంది బాధ్యత
వారు ఇంటిలో ధన్యత
అమ్మానాన్నలు మాన్యులు
ప్రత్యక్ష ఇలవేల్పులు
కొలవాలోయ్! భక్తితో



చూడాలోయ్! శ్రద్ధతో

**-గద్వాల సోమన్న**

ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# పురపాలక ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** పురపాలక ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో రానున్న పురపాలక ఎన్నికల నేపథ్యంలో శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో డివిజన్ల సంఖ్యను 86కు పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తదుపరి చేపట్టాల్సిన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి, ఫోటో ఎలక్టోరల్ రోల్స్‌ను సెప్టెంబర్ 22, 2026 నాటికి ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రచురించిన ఓటర్ల జాబితాలను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా సంబంధిత కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా డివిజన్ల వారీగా పోలింగ్ కేంద్రాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. ఓటర్ల జాబితాకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిని జీ పీ ఎస్ ద్వారా మార్కింగ్ చేయడంతో పాటు, ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాల పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తయిన వెంటనే అక్కడ అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు సమకూర్చేలా ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని డివిజన్లలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. మిడ్ లెవెల్ అధికారులుగా జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన చోట వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జనరల్ ఏ. రవీంద్రరావు, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎస్. శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఆర్.ఎఫ్.ఓ సి.హెచ్. రత్నబాబు, ఎలక్షన్ డీటీలు సురేష్ కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం




**మచిలీపట్నం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో యువత పాత్రను చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణాన్ని కాపాడుకోవడం, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఓజోన్ పొర పరిరక్షణపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రకృతి సంరక్షణకు కట్టుబడి ఉంటామని సంకల్పించారు.ఓజోన్ పొరను పరిరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు, యువతలో మరింత అవగాహన పెంపొందించేలా భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ విద్యార్థులు, సహాయ ఎన్‌సీసీ అధికారి, 16(ఏ) ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ విభాగం, 16(ఏ) ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పచ్చదనాన్ని పెంచండి ,ఓజోన్ పొరను కాపాడండి....

**బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం బాబూరావు...**



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 16( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామం లో శ్రీ స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబూరావు ఆధ్వర్యంలోపౌరులు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించి మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచి ఓజోన్ పొరను సంరక్షణ చేయవలసిన అవసరం ఉందని పెనుగంచిప్రోలు శ్రీ స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబూరావు అన్నారు. బుధవారం నాడు ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు పి స్వర్ణలత, ముక్కా సత్యనారాయణల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. సాయంత్రం విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి ఓజోన్ పొరను కాపాడండి ప్రపంచాన్ని రక్షించండి వంటి నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓజోన్ పొర భూమిని ఎలా కాపాడుతుందో తెలిపే విధంగా ఉపాధ్యాయులు గొడుగులు తెచ్చుకొని పిల్లలకు ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో వేగినేటి వెంకటరమణ, రాఘవరావు, నల్లూరి పద్మ, సంతోష భారతి, ప్రమీల , త్రివేణి, సైరాబాను, ఉష, స్వాతి శిల్ప, శ్రీదేవి, త్రివేణి, వాణి, కమల, సునీత, గ్రేసీ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు

**అన్నదానం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిలర్ వట్టేం మనోహర్**



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 16( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం ముళ్లపాడు గ్రామంలో వినాయక మండపం వద్ద గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ.. వారు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వట్టేశీ మనోహర్ , వారి వ్యక్తిగత వితరణతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మనోహర్ తో పాటు రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ , రాష్ట్ర వైసీపీ ఎస్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి లాహోరీ బద్దు నాయక్ , మరియు జగ్గయ్యపేట వైసిపి నాయకులు గంగోలు వినోద్, గడ్డిపర్తి రాజేష్ మరియు గ్రామవైఎస్ఆర్సిపి నాయకులు బైసు కృష్ణమూర్తి, కనపర్తి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇంధనంలో నీళ్లు వాహనదారులకు కన్నీళ్లు???

- బంకులో నాణ్యత పై అనుమానాలు??
- తనిఖీలకు తాళం..

**మచిలీపట్నం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆధునిక జీవన విధానంలో పెట్రోల్, డీజిల్ వినియోగం అత్యంత కీలకంగా మారింది. ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్యం ఇలా నిత్య జీవితంలో ప్రతి పనికి వాహనాలపై ఆధారపడుతున్న ప్రజలకు ఇంధనం నిత్యావసరంగా మారింది.ఇదే అదును చూసుకొని పలువురు పెట్రోల్ బంకుల యజమానులు వినియోగదారులను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మచిలీపట్నం నగరం లక్ష్మీ టాకీస్ సెంటర్, నాయుడు బట్టి సెంటర్, రైతు బజార్ సెంటర్, రేవతి సెంటర్, విజయవాడ రోడ్డు, కాలేఖాన్ పేట, బైపాస్ రోడ్, పెడన బైపాస్ రోడ్ వెరశి 11 పెట్రోల్ బంకులు ఉండగా గ్రామీణ ప్రాంతంలో సుల్తానగరం, మంగినపూడి బీచ్, విజయవాడ రోడ్డు గూడూరు మొత్తం 5 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఈ పెట్రోల్ బంకుల్లో ఇంధనం నాణ్యత, కొలతలపై వినియోగదారులకు అనుమానాలు కలుగుతున్నాయి. పెట్రోల్ బంకులకు సంబంధించిన అధికారులు తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించక పోయినా అప్పుడప్పుడైనా తనిఖీలు నిర్వహించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి . ముఖ్యంగా పెట్రోల్‌లో నీరు కలిసిన ఇంధనం విక్రయించడంతో వాహనాలు మొరాయించి, మరమ్మతుల కోసం వినియోగదారులు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల గూడూరు లోని పెట్రోల్ బంకులో నీరు కలిసిన పెట్రోల్ పోయడంతో ఓ వైద్యురాలు కారు మొరాయించింది. కారు స్టార్ట్ కాకపోవడంతో మెకానిక్ షెడ్డు కు తరలించగా పెట్రోల్ లో నీరు కలిసిందని చెప్పడంతో ఆమె పెట్రోల్ కల్తీ జరిగిందని గుర్తించింది. ఉచితంగా వచ్చిన వర్షపు నీరును లీటర్ 120 రూపాయలకు అమ్మటం తీవ్ర దిగ్భ్రాంతం వ్యక్తం చేసింది. నీరు చేరిన పెట్రోల్ అమ్మడం వైద్యురాలు సోషల్ మీడియా వేదికగా తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలిపింది. అయినా అధికారులు తనిఖీలు నిర్వహించలేదు. సోషల్ మీడియా వేదికగా పలువురు ఈ సమస్యపై అధికారులను ప్రశ్నించారు.పెట్రోల్ వ్యాపారంలో ప్రభుత్వ సంక్షేమ సంఘాల పేర్లతో బంకులు ప్రారంభించడం తో అధికారులు తనిఖీ చేయడానికి సుముఖంగా లేరని తెలుస్తోంది. ఈ సంక్షేమ సంఘాల పెట్రోల్ బంకులు నాణ్యత, కొలతల పై కొంతమంది వినియోగదారుల నుండి ఆరోపణలు ఎదురవుతున్నాయి..పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక డిపార్ట్మెంట్ అనుబంధంగా నిర్వహిస్తున్న పెట్రోల్ బంకులలో పెట్రోల్ నాణ్యత, కొలతలపై కొంతమంది వినియోగదారులకు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందడం లేదు. పెట్రోల్ బంకులు నూతనంగా ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటివరకు లీగల్ అండ్ మెట్రాలజీ జిల్లా అధికారి తనిఖీలు నిర్వహించకపోవడం పై పలువురు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఇంధనం నాణ్యతలో ఏమాత్రం లోపం ఉన్నా దాని ప్రభావం నేరుగా వాహనదారులపై పడే అవకాశం ఉంది. నగరంలో




పెట్రోల్, డీజిల్ వినియోగించే వాహనదారుల ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయనే విమర్శలు కూడా లేకపోలేదు. మచిలీపట్నం నగరంలో ప్రతిరోజూ వేలాది మంది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలకు పెట్రోల్, డీజిల్ పోయించుకుంటున్నారు. అయితే కొన్నిసార్లు బంకులో ఇంధనం పోయించిన కొద్దిసేపటికే వాహనం సక్రమంగా పనిచేయకపోవడం, ఇంజిన్ సమస్యలు తలెత్తడం, వాహనం స్టార్ట్ కాకపోవడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొంతమంది వినియోగదారులు సమస్యను లేవనెత్తారు. నగరం లో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో ఇంధన నాణ్యతతో పాటు కొలతల విషయంలోనూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. బంకుల్లో ఉపయోగించే డిస్పెన్సింగ్ యంత్రాల కొలతలు సక్రమంగా ఉన్నాయా, వాటి సీళ్లు, పరికరాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా, వినియోగదారులకు సరైన పరిమాణంలో ఇంధనం అందుతుందా అనే అంశాలను సంబంధిత లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీ చేయాల్సి ఉంది. కానీ వారానికి ఒక్కరోజు మాత్రమే కృష్ణాజిల్లా లీగల్ మెట్రోలజీ కార్యాలయం తెరిచి ఉంచి మిగతా రోజులు మూసి ఉండటంతో వినియోగదారులు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.ఇంధన నాణ్యతను పరిశీలించే సమయంలో బంకుల నిల్వ ట్యాంకుల్లో నీరు చేరిందా, ఇంధనంలో కలుషిత పదార్థాలు ఉన్నాయా, నిల్వ పంపిణీ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరుగుతోందా అనే అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో భూగర్భ నిల్వ ట్యాంకుల్లోకి నీరు చేరే అవకాశం ఉన్నందున బంకుల నిర్వహణపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మచిలీపట్నం నగరంలో పెట్రోల్ బంకుల సంఖ్య, రోజువారీ ఇంధన వినియోగం దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అదేవిధంగా పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరీక్షించడంతో పాటు కొలతలను పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డీఎస్సీపై వైసీపీ నేతలు ఆధారాలతో చర్చకు రావాలి: మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆరోపణలు చేసి తప్పించుకోవడం సరికాదని పేర్కొన్నారు. డీఎస్సీ అంశంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను కోర్టులు కొట్టివేసినా అదే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం సరికాదని విమర్శించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 90 శాతం మంది టీడీపీ హయాంలో నియమితులైనవారేనని మంత్రి పేర్కొన్నారు. 20 ఏళ్ల క్రితమే కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల బదిలీలకు శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైఎస్ జగన్ ప్రభుత్వం ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేదని ఆరోపించారు.ఉపాధ్యాయుల ఆత్మగౌరవంతో ఆటలాడితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని మంత్రి వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల పాలనలో గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం కారణంగా యువత జీవితాలు నష్టపోయాయని ఆరోపించారు.ఉద్యోగులు గిఫ్టులు తీసుకుంటే తప్పేంటని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా స్పందించారు. అవినీతిని ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 మూల్యాంకనంపై దర్యాప్తు చేసిన సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించిన విషయం తెలిసిందే. మూల్యాంకన ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు, పలు అవకతవకలు గుర్తించినట్లు సిట్ నివేదికపై వచ్చిన తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. వైసీపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ఏపీపీఎస్సీపై జరుగుతున్న దర్యాప్తును స్వాగతించాలని మంత్రి కోరారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కొల్లు రవీంద్ర తెలిపారు.

## హాస్టళ్లలో పారిశుద్ధ్య లోపాలపై నోటీసులు - సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై జరిమానా

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో హాస్టళ్లలో పారిశుద్ధ్య ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ, వాణిజ్య లైసెన్సులపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 23వ డివిజన్ సూర్యారావుపేట ప్రాంతంలో బుధవారం హాస్టళ్లలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో రెండు హాస్టళ్లలో పారిశుద్ధ్య



లోపాలను అధికారులు గుర్తించారు. ఒక హాస్టల్‌లో మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించకపోవడాన్ని, మరో హాస్టల్‌లో వంటగదిలో పరిశుభ్రత ప్రమాణాలు సక్రమంగా పాటించకపోవడాన్ని గుర్తించి, సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. హాస్టళ్లలో మరుగుదొడ్లు, వంటగదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు సూచించారు.అదేవిధంగా ఒక హాస్టల్‌లో సింగిల్ యూజ్ కర్రీ పౌచ్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించడంతో సంబంధిత నిర్వాహకులకు రూ.2,000 జరిమానా విధించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.మరో రెండు హాస్టళ్లు నగరపాలక సంస్థ నుంచి డిఓ ట్రేడ్ లైసెన్స్ పొందకుండా నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. దీంతో సంబంధిత హాస్టళ్ల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం ట్రేడ్ లైసెన్స్ పొందాలని అధికారులు ఆదేశించారు.నగరంలోని హాస్టళ్ల నిర్వాహకులు పారిశుధ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, అవసరమైన ట్రేడ్ లైసెన్సులు పొందాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై నగరవ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతాయని, లోపాలు గుర్తించిన సంస్థలపై నిబంధనల మేరకు నోటీసులు, జరిమానాలు తదితర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సానిటరీ సూపర్వైజర్ సలీం అహ్మద్ సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య గేటెడ్ కమ్యూనిటీలో వినాయక చవితి వేడుకలు

**శ్రీ వినాయక మండపంలో స్వామి వారికి ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రత్యేక పూజలు**

**అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ మోర్ సూపర్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే**





**గన్నవరం,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం అయోధ్య ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయోధ్య గేటెడ్ కమ్యూనిటీలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన శ్రీ వినాయకస్వామి మండపంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య గేటెడ్ కమ్యూనిటీకి చేరుకున్న ఎమ్మెల్యేకు బాణాసంచా, డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం పూర్ణకుంభంతో ఆలయ మండపం వద్దకు ఆహ్వానించిన అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన యార్లగడ్డ వెంకట్రావు ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం అయోధ్యలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ మోర్ సూపర్ మార్కెట్‌ను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేషనల్ త్రో బాల్ పోటీలకు సెంటెన్స్ (సీ బీ ఎస్ సి) విద్యార్థుల ఎంపిక



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**నేషనల్ త్రో బాల్ (అండర్ 17) పోటీలకు గుంటుపల్లి సెంటెన్స్ (సీ బీ ఎస్ సి) విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జిన్ జోసఫ్ తెలిపారు. పాఠశాలకు చెందిన టి అఖిల (10 తరగతి) మరియు జీ అక్షయ(9 తరగతి) ఇటీవల విజయవాడలో జరిగిన సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రం తరఫున నేషనల్ త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. మహారాష్ట్ర నాసిక్ లో జరగబోయే పోటీలలో అఖిల, అక్షయ ఆంధ్రప్రదేశ్ తరపున ఆడనున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జిన్ జోసఫ్ అఖిల, అక్షయాలను పిటి సాయికుమార్ బాలరాజు, టీచర్స్ ఎంపికైన అఖిల అక్షయలను అభినందించారు.

## మచిలీపట్నం నగర సమస్యలపై ఫోన్ చేస్తే పరిష్కారం..... కమిషనర్.



**మచిలీపట్నం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**నగర ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మచిలీపట్నం నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. నగర పరిధిలో పారిశుధ్య సమస్యలు, పరిసరాల అపరిశుభ్రత, కాలువల శుభ్రత తదితర సమస్యలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “మీ కోసం” కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం 9849907989 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ నంబర్‌కు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఫోన్ చేయవచ్చని వెల్లడించారు.అదేవిధంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని “మీ కోసం” విభాగంలో వినతి పత్రం సమర్పించి కూడా సమస్యలను తెలియజేయవచ్చని అధికారులు సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత సిబ్బందికి పంపించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు నగరంలో పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు ప్రకటనలో పేర్కొన్నారు

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉంటాం.... మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం 31వ డివిజన్ శారదానగర్‌కు చెందిన పులివర్తి సురేష్ ఇంటిలో జరిగిన అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అగ్నిప్రమాదం కారణంగా ఇంటికి జరిగిన నష్టాన్ని తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించడంతో పాటు, ప్రభుత్వం తరఫున అవసరమైన అండదండలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# నిరుపేద కుటుంబానికి అండగా కృష్ణ ప్రసాద్

**పండ్ల వ్యాపారానికి తోపుడు బండి అందించి... స్వయం ఉపాధికి బాటలు”**




**రెడ్డిగూడెం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చేయూత అందించారు. కూనపరాజుపర్వ గ్రామానికి చెందిన దారం వెంకటేశ్వరరావు కి పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగించేందుకు అవసరమైన తోపుడు బండిని అందించారు. రోజువారీ జీవనానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ తోపుడు బండి ఒక చిన్న సహాయం మాత్రమే కాకుండా, తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఒక కొత్త అవకాశంగా మారింది. తోపుడు బండిని అందుకున్న దారం వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ సహాయం కోసం ఎదురుచూసే చేతులకు చేయూతనిస్తూస్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తున్న కృష్ణ ప్రసాద్ మానవతా దృక్పథానికి ఇది మరో నిదర్శనంగా నిలిచింది.

# వినాయకుడి లడ్డూకు రూ.1.56 లక్షలు



**ఆత్మకూరు సెప్టెంబరు 16 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గ్రామంలోని రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన ఐక్య ఫౌండేషన్ చైర్మన్, ఆర్కే జనరల్ స్టోర్స్ అధినేత పయ్యావుల రామకృష్ణచౌదరి, పయ్యావుల మారుతినాయుడు భక్తితో పాల్గొని రూ.1,56,000కు గణనాథుడి లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలంలో పయ్యావుల బ్రదర్స్ అత్యధిక ధరకు వేలం దక్కించుకోవడంతో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని అభినందించారు. అనంతరం ప్రత్యేకంగా డప్పు వాయిద్యాలతో పయ్యావుల బ్రదర్స్‌ను వారి ఇంటి వరకు ఊరేగింపుగా సాగనంపారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథుడి లడ్డూకు భారీ ధర పలకడంతో గ్రామంలో సందడి నెలకొంది. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# అవినీతిపై విచారణ చేపట్టాలి

**దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించాలి : పోతిన మహేష్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16: (వార్త ప్రభ ప్రతినిధి)** దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటూ వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ గుంటూరు పరిశీలకులు పోతిన మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిషనర్ కార్యాలయంలో లక్షల రూపాయలు ఇస్తేనే ఫైళ్లు ముందుకు కదులుతున్నాయంటూ ఆరోపించారు. కార్యాలయ సిబ్బందిపై అవినీతి ఆరోపణలతో పలుమార్లు లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. జూలై 28న కారుమూరు ఊర్మిళాదేవి చేసిన ఫిర్యాదుపైనా ఇప్పటివరకు చర్యలు లేవన్నారు. చిలకలూరిపేట నరసింహస్వామి ఆలయ ఈవో అశోక్‌కుమార్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరపాలని కోరారు. దేవాదాయ శాఖలో పారదర్శకత కోసం ఇన్‌చార్జి కమిషనర్ రామచంద్రమోహన్‌ను తొలగించి, కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషక మాసోత్సవాలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సిడిపిఓ పుష్పలత. ఇందులో భాగంగా గుంటుపల్లి అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ పుష్పలత పాల్గొని తల్లులకు ఆహారంలో వైవిధ్యం వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు వేడిగా భోజనం తయారు చేయడం చేసి చూపించడం, చక్కెర ఉప్పు వాడకం గురించి తక్కువ వాడకం గురించి వివరించడమైనది వెయ్యి రోజులు పై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాధవి అంగన్వాడీ కార్యకర్తలని తల్లులు పాల్గొన్నారు.

# దళిత సోదరుల చిరకాల వాంఛ నెరవేర్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.

## -రూ.75 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన.

**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 16,రెడ్డిగూడెం(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం దళిత సోదర సోదరీమణుల చిరకాల వాంఛ నెరవేరే దిశగా కీలక అడుగు పడింది. మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు చొరవతో రెడ్డిగూడెంలోని సీఎస్ఐ చర్చి సమీపంలో డి.ఎం.ఎఫ్ నిధులు రూ.75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు బుధవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఎస్సీ సోదర సోదరీమణులకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు స్వయంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం కార్యరూపం దాల్చడంతో స్థానిక దళిత కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే రెడ్డిగూడెం ఎస్సీ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు తదితర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఈ భవనం అందుబాటులో ఉండనుంది. స్థానికుల సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన సౌకర్యాలతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సూచించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అధికారులను ఆదేశించారు. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ సామగ్రిని వినియోగించాలని, పనులను వేగవంతం చేసి సకాలంలో నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని



సూచించారు. రెడ్డిగూడెం గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ సోదర సోదరీమణుల చిరకాల కోరికను గుర్తించి రూ.75 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు సమకూర్చి, పనులకు శంకుస్థాపన చేయడంపై స్థానికులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని తమకు అవసరమైన మౌలిక సదుపాయాన్ని కల్పిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్యాకేజీ విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**తక్షణ సహాయంగా ప్రతి ఎకరానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి- సిపిఎం పార్టీ డిమాండ్**



**కోడూరు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ):**సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా లోని కరువు మండలాల పర్యటనలో భాగంగా కోడూరు మండలంలో బుధవారం రాష్ట్ర, జిల్లా బృందాలు వి.కొత్తపాలెం, నారేపాలెం, సాలెంపాలెం, వేణుగోపాలపురం, ఉల్లిపాలెం, హంసలదీవి, పాలకాయతిప్ప, గ్రామాలు పర్యటించిగ్రామాలలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు, మరియు సాగునీరు, తాగునీరు, అధికారుల పనితీరు ఇతర సమస్యలపై గ్రామస్థులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కరువు మండలాల్లో పర్యటన భాగంగా బుధవారం కోడూరు మండలంలో పలు గ్రామాలు పర్యటించి ప్రధాన సమస్యలు, సాగునీరు, త్రాగునీరు, 22 ఏ నిషేధిత భూముల జాబితా, కరకట్ట రహదారి సమస్య, గ్రామాల్లో అంతర్గత రోడ్లు సమస్య, నాట్లు పడని వరి పొలాలు, వర్షం లేకపోవడం వల్ల పశువులకు మేత కొరత, కోడూరు మండలం వ్యాప్తంగా 30% కూడా పడని వరి నాట్లు, వరినట్లు వేసిన కొద్దిమంది రైతులు కూడా వేలాది రూపాయలు వెచ్చించి డీజిల్ ఇంజన్లు సహాయంతో నాట్లు పూర్తి చేయడం, రైతు కౌలు రైతు వ్యవసాయ కూలీల కోసం తక్షణమే ప్రత్యేక ప్యాకేజీ ప్రభుత్వం విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, ప్రధానంగా అఔట్ ఫాల్స్ స్లూయిస్ పునర్నిర్మానం చేపట్టకపోవడంతో సాగుభూములుకి ఉప్పు నీరు చేరి పాడైపోయిన పంట పొలాలపై నివేదిక తయారుచేసి రాష్ట్ర కమిటీకి అందజేసి తద్వారా సిపిఎం పార్టీ తరపునముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అవుట్ ఫాల్స్ స్లూయిస్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని, ఇన్సూరెన్స్ కాల పరిమితి పెంచాలని, ప్రతి రైతుకు తక్షణ సహాయంగా ఎకరానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని, వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా చూడాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 23న మండల కేంద్రమైన కోడూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలు ఉన్న ప్రతి గ్రామం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సమస్యల గురించి తాసిల్దారు కు వినతి పత్రం అందించడం జరుగుతుంది. మండలంలో రైతులు, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలందరూ విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.హరిబాబు, జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, శీలం నారాయణరావు, జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు యద్దనపూడి మధు, ఆవులు బసవయ్య, కోడూరు మండల కార్యదర్శి పి మోహన్ రావు, మోపిదేవి మండల కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్, ఘంటసాల మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, కరిముల్లా, కుంపటి బాబురావు, బెజవాడ నాగేశ్వరరావు, సురేష్, రేపల్లె యోగ ప్రకాష్, చెక్కా వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ రాజగోపాల్రావు, ఘంటసాల ప్రసాద్ కంచర్లపల్లి బుజ్జి, బత్తిన రాజగోపాల్రావు తదితరులు పాల్గొన్నారు

# నూజివీడు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ కార్యాలయంలో అధికారుల తనిఖీ



**నూజివీడు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఏలూరు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి ఎ. అవులయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం నూజివీడు స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల నిర్వాహకులకు మద్యం దుకాణాల రెన్యువల్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూజివీడు స్టేషన్ పరిధిలోని 20 మద్యం దుకాణాలకు రెన్యువల్ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 21వ తేదీలోపు రెన్యువల్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మద్యం దుకాణాల నిర్వాహకులకు సూచించారు. నిర్ణీత గడువులోగా రెన్యువల్ చేసుకోని దుకాణాలకు సంబంధించి తదుపరి కేటాయింపు ప్రక్రియలో భాగంగా లాటరీ విధానం అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత మాట్లాడుతూ, రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా “మార్పు” కార్యక్రమాన్ని నూజివీడు సర్కిల్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినట్లు తెలిపారు. సారా తయారీకి పాల్పడుతున్న వారిని గుర్తించి, వారికి అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇందులో భాగంగా జీవనోపాధి అవసరమున్న 30 మందిని గుర్తించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వీరిలో పలువురు చేపల పెంపకం, మాంసం దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాలు, కిరాణా దుకాణాలు, బడ్డీ కొట్లు తదితర రంగాల్లో ఉపాధి పొందుతున్నట్లు ఆమె వివరించారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు దూరంగా ఉండి, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎఎంసి చైర్మన్ మంగ గంగయ్య

**స్మశాన వాటికను శుభ్రం చేయించిన చైర్మన్**






**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజలకు మేలైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని కాకినాడ రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసు మేను మంగ గంగయ్య పేర్కొన్నారు. బుధవారం ఇంద్రపాలెం పరిసర ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా ఇంద్రపాలెం జెడ్ పి పి హై స్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు మెనూ ప్రకారంగా విద్యార్థులకు శుచి, రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారా, లేదా, ఏమైనా లోపాలు ఉన్నాయా అని ప్రత్యేకంగా పరిశీలించారు. అదే విధంగా ఎమ్.పి.పి.మోడల్ స్కూల్ , రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ ఫించన్ దరఖాస్తులు ప్రక్రియను స్వర్ణ గ్రామమ్, స్వర్ణ వార్డు లలో దరఖాస్తు చేసుకుంటున్న వారి వద్దకు వెళ్లి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి తగు సూచనలు ,సలహాలు ఇచ్చారు. అలాగే దరఖాస్తు ప్రక్రియకి సర్వర్ ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వర్ణ గ్రామమ్ సిబ్బందితో చైర్మన్ మంగ గంగయ్య సూచించారు. తూరంగి రైతు బజార్ ను పరిశీలించి కూరగాయల ధరల బోర్డును ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేయాలని,నిర్ణయించిన ధరలకే కూరగాయలు విక్రయించాలని వర్తకులకు తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ సభ్యులు పంతం నానాజీ ఆదేశాల మేరకు వీబీ జీ రామ్ జీ గ్రామీణ ఉపాధి శ్రామికుల ద్వారా 6 నెలలుగా చెత్త, పిచ్చి మొక్కలతో నిండిన స్మశాన వాటికను శుభ్రం చేయాలని, స్మశాన కార్యక్రమాలకి వస్తున్న వాళ్ళు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సమక్షంలో ఇంద్ర పాలెం గ్రామ స్మశాన వాటికను స్వీయ పర్యావేక్షణలో శుభ్రం చేయించారు. ఇంద్రపాలెం గ్రామసభ ప్రతి బుధవారం మన గ్రామం మన బాధ్యత కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాయుడు శ్రీను, కొండ వినాయక్ ,కాదా ప్రసాద్ , పి.సతీష్ యలమంచిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో చెరగని ముద్ర కోడెల శివప్రసాద్‌కి ఘన నివాళులు

**పైడిమర్ల.కిరణ్ కుమార్ రెడ్డి**
**ఎన్టీఆర్ జిల్లా,తెలుగు యువత ఉపాధ్యక్షులు..**



**రెడ్డిగూడెం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):**టిడిపి సీనియర్ నేత,మాజీ మంత్రి,నవ్యాంధ్ర శాసనసభ తొలి స్పీకర్, డా.కోడెల శివప్రసాద్ 7వ వర్ధంతి సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల కోసం పోరాడే వ్యక్తిత్వం, ఆపన్నులకు అండగా నిలిచి భరోసా ఇచ్చే గుండె ధైర్యం ప్రజల్లో కోడెలను పల్నాటి పులిగా నిలిపాయి అని నిజాయితీ, నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిగా ప్రజాప్రతినిధి అంటే ఎలా ఉండాలో చెప్పిన పల్నాడు అభివృద్ధి ప్రధాత అని అన్నారు. 4దశాబ్దాల రాజకీయ జీవితంలో హోమ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య, పౌరసరఫరాల మంత్రిగా, నవ్యాంధ్ర తొలి శాసనసభ స్పీకర్ గా పదవులుకే వన్నెతెచ్చిన తిరుగులేని ప్రజా నాయకుడు డాక్టర్ కోడెల శివప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ వారి పవిత్ర స్మృతికి ఘన నివాళులు అర్పించిన కిరణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నరెడ్ల బాలకృష్ణారెడ్డి(ఐజ- వైస్ చైర్మన్),ఉయ్యూరు రామ్మోహన్ రెడ్డి,రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు పరసా. కిరణ్ తదితరులు పాల్గొని కోడెల చిత్రపటానికి నివాళులర్పించారు.

# శనగపాడు లో 9వ జాతీయ పోషణ మాసం



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 16( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు గ్రామం లో బుధవారం 9వ జాతీయ పోషణ మాసం ను శనగపాడు లో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ,పిల్లలకు సమతుల పోషకాహారం అందించాలని ప్రేమతో కూడిన సంరక్షణ మరియు మెదడును చైతన్యపరిచే ఆటపాటలు అవసరమని, 3-6 సంవత్సరాల పిల్లలకు అంగనవాడిలో అందించే అంగనవాడి భోజనం అంటే తాజా వేడి పోషకమైన భోజనం అందిస్తున్నామని పుష్పల త అన్నారు. అలాగే అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి మూడు సంవత్సరాల వచ్చేవరకు పిల్లలకు ఇంటి వద్ద మంచి పోషకాహారము ప్రేమతో కూడిన సంరక్షణ ప్రారంభ ప్రేరణను అందించడంలో,తల్లిదండ్రులు, కుటుంబము సానుకూల పరిస్థితులు కల్పించాలని, నవచేతన గురించి, గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి తెలియజేస్తూ, సరైన ఆహారం సరైన సమయంలో తీసుకోకపోతే వచ్చే అనర్థాలను అంటే ముందస్తుప్రస్వము, తక్కువ బరువుతో బిడ్డలు పుట్టడం, తల్లి రక్తహీనతతో బాధపడటం వంటివి జరుగుతాయని వివరించడం జరిగినది. ఈకార్యక్రమంలోఎంఎస్ కే, వి పుష్పలత, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# పోగొట్టుకున్న బ్యాగ్ మహిళలకు అప్పగించిన పోలీసులు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**ఓ మహిళ ఆటోలో పోగొట్టుకున్నబ్యాగ్ను ఇబ్రహీంపట్నం పోలీసుల నిమిషాల వ్యవధిలో అప్పగించారు. క్రైం ఎస్ఐ సేనాపతి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లి నేతాజీనగర్ కు చెందిన బూరుగు సౌరమ్మ జి.కొం డూరు నుంచి కొండపల్లి వచ్చేందుకు బ్యాగుతో ఆటో ఎక్కింది. కొండపల్లిలో బ్యాగు మరిచిపోయి ఆటో దిగింది. కొద్దిసేపటి తర్వాత బ్యాగ్ మర్చిపో యినట్లు గమనించి ఇబ్రహీంపట్నం పోలీస్ లకు ఫిర్యాదు చేసింది. క్రైం ఎస్ఐ సేనాపతి శ్రీనివాసరావు సీసీ కెమేరాల ఆధారంతో 30 నిమిషాల వ్యవధిలో ఆటోని గుర్తించారు. బ్యాగులో ఉన్న రూ.20 వేల నగదు, సెల్ఫోన్ సౌరమ్మకు అప్పగిం చారు. కేసును ఛేదించిన ఎస్ఐ శ్రీనివాసరావును సీఐ సుబ్రహ్మణ్యం అభినందించారు.

# ఇంజనీరింగ్ కళాశాలలో విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న దీప్తి ప్రసన్నకు డాక్టరేట్



**నూజివీడు, :సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న తాత దీప్తి ప్రసన్నకు తమిళనాడు లోని చిదంబరంలో ఉన్న అన్నమలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. నూజివీడు కు చెందిన దీప్తి ప్రసన్న “హరిత ఇంధన (పర్యావరణ హిత) అవసరాల కోసం మెరుగు పరచబడిన అధిక ఓల్టేజ్ పెంచే జీటా కన్వర్టర్” అని అంశంపై పరిశోధనాత్మక గ్రంధాన్ని విశ్వవిద్యాయానికి సమర్పించారు. పరిశోధనకు గైడ్ గా అన్నమలై విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్ శ్రీప్రియ వ్యవహరించారు. దీప్తి ప్రసన్న పరిశోధించిన పరిశోధనాత్మక గ్రంధానికి డాక్టరేట్ ప్రకటించింది.

## లోకేష్ పర్యటన రద్దు తో నిరుత్సాహ పడిన క్యాడర్

–త్వరలోనే పర్యటన ఉంటుందన్న కాగిత



**పెడన,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గ పరిధిలో రేపు జరగాల్సిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర విద్య ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన రద్దవడంతో నాయకులు కార్యకర్తలు నిరుత్సాహ పడ్డారు. రెండు మూడు రోజుల నుంచి క్యాడర్ మొత్తం పర్యటన విజయవం తం చేయడానికి శ్రమించారు. ఈ ప్రాంతం మొత్తం బ్యానర్స్ తో పసుపుమయం చేసారు. పర్యటన కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు కావడం జరిగిందని శాసనసభ్యుని కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువడడంతో క్యాడర్ నీరు గారిపోయింది. ఈ విషయం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎవరూ నిరుత్సాహపడవద్దని శాసనసభ్యులు కోరారు.త్వరలోనే లోకేష్ నియోజకవర్గానికి విచ్చేసేలా పర్యటన ఖరారు కానుందన్నారు. కార్యకర్తలు నాయకులు అధైర్యపడకుండా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని కృష్ణప్రసాద్ అన్నారు.

## మల్లవోలు గ్రామంలో పోషణ మాసోత్సవం



**మచిలీపట్నం,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో తొమ్మిదవ పోషణ మాసోత్సవ కార్యక్రమం జరిగింది.ప్రత్తిపాటి వారి స్ట్రీట్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హాజరైన సీడీపీఓ గో?రీ మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో ఇచ్చే బాలామృతం ఆరు నెలల నిండిన పిల్లలకు ఇవ్వడం వల్ల లాభాలు పౌష్టికాహారం భాగస్వామ్యం ఆరోగ్యం బాలల వికాసం గురించి వివరించారు ప్రతి ఒక్కరూ ప్రోటీన్ ఫుడ్డును వాడడం వల్ల ప్రయోజనాలు వివరించారు తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కువ పోషకాలు విలువలు కలిగిన పౌష్టికాహార ప్రదర్శన చేయడం జరిగినది అన్నప్రాసన కార్యక్రమం కూడా జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరరావు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గోపి నాగబాబు మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజు ఎమ్ కే బేగ్ త్రినాద్ పంచాయతీ కార్యదర్శి బాల వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## బీసీ కుటుంబాల ఆశలు అడియాసలేనా ?




**విస్సన్నపేట,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 2011 జనాభా లెక్కల ఆధారంగా గ్రామ పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్ల ప్రక్రియ నడుస్తోందని ఇప్పటివరకు బీసీ సామాజిక వర్గం గణాంకాలు లెక్కిస్తుంటే వారి ఆశలకు గండి కొట్టే పరిస్థితి వచ్చినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరిన్ని వివరాలు లోకి వెళితే నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి నూతన గణాంకాలతో పాత రిజర్వేషన్లకు స్వస్తి చెప్పి నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ లిఖించనున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. అదే జరిగితే ఇప్పటివరకు బీసీ మహిళా రిజర్వేషన్ వెలువడుతోందని గ్రామపంచాయతీ సర్పంచి సీటు కొరకు ఉన్న ఆశావహులు ప్రజా సేవలో ముందుంటూ బడి గుడి మసీదు చర్చి వంటే పవిత్ర ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు చేయూత ఇవ్వటమే కాకుండా వినాయక మండపాలకు విజయదశమి కి కనకదుర్గమ్మ విగ్రహాలకు అన్న సమారాధన కార్యక్రమాలకు ఊరేగింపులకు షామియానాకు తదితర కార్యక్రమాలకు స్పాన్సర్ లాగా వ్యవహరించటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. మూలిగే నక్కపై తాటికాయపడినట్లు విస్సన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ మహిళగా మారే పరిస్థితి ఉన్నదని కొత్త అంశం తెరపైకి రావడంతో బీసీ కుటుంబాల గొంతుకు వెలక్కాయ అడ్డు పడినట్లేనని పలువురు అనుకుంటున్నారు.

## రూ. 22.50 కోట్ల అమృత్ 2.0 పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష..

● ప్రజావేదిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, మెగా సంస్థ ప్రతినిధులతో సమావేశం..



**గుడివాడ,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పట్టణంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అమృత్ 2.0 పథకంలో రూ.22.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, మెగా సంస్థ ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అమృత్ 2.0లో చేపట్టనున్న నీటి ప్రాజెక్టులతో పాటు ధనియాలపేట, ఆర్టీసీ కాలనీల్లో కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న తాగునీటి వాటర్ ట్యాంకుల పనుల పురోగతిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు, మెగా సంస్థ ప్రతినిధులు వివరించగా.. సాంకేతికంగా ఎదు–రవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని రాము తెలిపారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్ణీత సమయంలో వాటర్ ట్యాంకుల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. అమృత్ 2.0 పనులను అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, తమ స్థాయిలో పరిష్కారం కాని సమ–స్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ సతీష్ చంద్ర,డి.ఈ శివాజీ,ఏ.ఈలీ రాజేష్, శ్రావణ్, శివాజీ, సత్యనారాయణ , మెగా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారతదేశంలో రెండో ఆలయమే కాశీ వారాహి

● అమ్మ సంకల్పంతోనే ఆలయ నిర్మాణం - చిక్కాల దొరబాబు వెల్లడి



**కాకినాడ రూరల్/కరప,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** భారతదేశంలో రెండో ఆలయంగా కరపలో నిర్మించిన కాశీ వారాహి ఆలయానికి ఎంతో ప్రత్యేకత వుందని ఆలయ వ్యవస్థాపకుడు చిక్కాల దొరబాబు తెలిపారు. బుధవారం కరపలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశీ వెళ్లినపుడు అమ్మవారి దర్శనం కాలేదన్న తన తల్లి అమ్మాజీ సంకల్పంతో ఈ ఆలయాన్ని నిర్మించామన్నారు. మానవ జీవితంలో ఏది శాశ్వతం కాదని, మంగళవారం ఆడపడుచును ఎక్కడికి పంపించమని, అలాంటిది దేవదాయశాఖ అధికారులు తాను నిర్మించిన ఆలయాన్ని స్వాధీనపర్చుకున్నారన్నారు. తాను పోలీసులకు గానీ, కోర్టులకుగానీ వ్యతిరేకం కాదన్నారు. గత 25 ఏళ్లుగా సిరిపురంలో ఎన్నో ఆలయాలు నిర్మించామన్నారు. వేళంగిలో శెట్టిబలిజపేటలో వినాయక ఆలయానికి విగ్రహాన్ని ఇచ్చామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కరప కాశీవారాహి ఆలయానికి ప్రాముఖ్యత దక్కిందని, దేవదాయశాఖ దృష్టికి వెళితే ఆ గుడి ప్రత్యేకతలోకి వెళ్లినట్టే లెక్కన్నారు. తాము గుడిని దేవదాయశాఖకు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని, తన తల్లి ఆలయంలో జరిగే ఏ పూజకు టికెట్లు పెట్టవద్దని సూచించడం జరిగిందన్నారు. ఆలయం నిర్మించి 6 నెలలైనా ఏ విధమైన టికెట్లు వసూలు చేయలేదని, భవిష్యతులో కూడా అలా చేయ రాదన్నారు. కోట్ల విలువైన 110గజాల స్థలం అమ్మవారికి విరాళంగా ఇచ్చామని, వెనుక స్థలంలో కుంకుమపూజలు మొదలుపెట్టారన్నారు. 29వారాల్లో 2 లక్షలమందికి పైగా భోజనాలు పెట్టామన్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని, దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎక్కడా లేనివిధంగా దేవదాయశాఖ అధికారులు ఇక్కడే స్వాధీనం చేసుకోడానికి ఎందుకు వచ్చారని దొరబాబు ప్రశ్నించారు. ఆదాయాలున్న గుళ్లు తీసుకుని, ఆదాయాల్లేని గుడిని వదిలేస్తారా అని అన్నారు. లోకకల్యాణం కోసం ఈ గుడి నిర్మించామని, అమ్మవారంటే శక్తి అని, 19వ శక్తిపీఠంగా ఈ పీఠం ఎదగాలని కోరుకున్నారు. ఆశించి చేస్తే మనం బాధపడాలి కానీ, అమ్మవారికి నాకు మాత్రమే ఏం చేశామో తెలుసని దొరబాబు బదులిచ్చారు. నిన్న జరిగిన చర్య దారుణమని, మంగళవారం స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమని, ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప పారిపోయే తత్వం తమది కాదన్నారు. ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోడం తమ నైజమని బదులిచ్చారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల సంపూర్ణ ఎదుగుదల

● తల్లులు జాగ్రత్త.. పిల్లల ఆరోగ్యమే ముఖ్యం



**బాపులపాడు,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కొయ్యూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.సావిత్రి మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను చేర్చాలని సూచించారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వి.లక్ష్మీకుమారి, రజనీదేవి, సిబ్బంది, ఆశా కార్యకర్త కన్యాకుమారి, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట ప్రసాద్‌ను సత్కరించిన మానవత




**గుడివాడ,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** గుడివాడ మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యాన బుధవారం స్థానిక వికెఆర్, వివిఎన్బీ & ఏజీకే ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥ సిద్దు హరివెంకట ప్రసాదు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయకమిటీ ఛైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు, ఛైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, డైరెక్టర్ దండమూడి సీతారామస్వామి, మరోడైరెక్టర్ కొమ్ము వెంకటేశ్వర్లు, అధ్యక్షురాలు నందమూరి పద్మజ, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి చలువాది వెంకట మోహనరావు, ఈసీ వైద్య విభాగం నిర్వాహకులు సామి రామ్మోహనరావు, ఈసీ విద్యావిభాగం నిర్వాహకులు మరడాని వెంకటేశ్వరరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వపు కోశాధికారి అన్నపురెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కానుమోలు ఆయుర్వేద వైద్యశాలకు కలెక్టర్ ప్రశంసలు





**హనుమాన్‌జంక్షన్,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలులోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై ఆయుష్ వైద్యాధికారి డా.కె.వాహినిని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో పంచకర్మ చికిత్స అందుబాటులో ఉందని, మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా యోగా అభ్యాసకులు సేవలు అందిస్తున్నారని డా.వాహిని కలెక్టర్‌కు వివరించారు. అవసరమైన మందులు సమృద్ధిగా ఉన్నాయని, కేరళ నుంచి ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఖరీదైన ఆయుర్వేద మందులతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 40 రకాల ఔషధ మొక్కలను పెంచుతున్నట్లు వివరించారు. దేశంలోనే తొలి ఆయుష్ సోలార్ డిస్పెన్సరీగా కానుమోలు వైద్యశాల గుర్తింపు పొందిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా బయోమెడికల్ వ్యర్థాల వేరు చేయడం, రంగుల ఆధారిత నిర్వహణ విధానాన్ని అమలు చేస్తున్నామని, NAM మార్గదర్శకాల మేరకు వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైద్యశాలను పరిశీలించిన కలెక్టర్.. సక్రమంగా నిర్వహిస్తున్నందుకు డా.కె.వాహినిని అభినందించారు.

# కోనసీమలో సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి

● అత్యాధునిక వైద్య సేవలకు కొత్త చిరునామా ● అతి త్వరలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం




సూర్య గ్లోబల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బి హెచ్.పిఎస్.వీర్రాజు ఎంఎస్,ఎఫ్ఆర్సిఎస్,(గ్లాస్గో) యుకె,ఎఫ్ఎస్ఒజి (యుఎస్ఎ)



**అమలాపురం,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** కోనసీమ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అమలాపురం పేరూరు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కోనసీమ సూర్య గ్లోబల్ హాస్పిటల్ సేవలకు సిద్ధమవుతోంది. సూర్య గ్లోబల్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, వ్యవస్థాపకులు డాక్టర్ బి.హెచ్.పి.ఎస్. వీర్రాజు ఎమ్మెస్ , ఎఫ్ ఆర్ సి ఎస్ (గ్లాస్గో -- యూకే), ఎఫ్ ఎస్ ఓ జి (అమెరికా) వారి ఆద్వర్యంలో ఆధునిక వైద్య సాంకేతికత, సూపర్ స్పెషాలిటీ విభాగాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, అధునాతన చికిత్సా విధానాలతో కోనసీమ ప్రజలకు సమగ్ర వైద్య సేవలను ఒకే వేదికపై అందించేందుకు ఆసుపత్రి ఏర్పాట్లు పూర్తిచేసుకుంది. ఆసుపత్రిని అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. హైదరాబాద్, ముంబాయి వంటి మహానగరాల్లో అందుబాటులో ఉండే అత్యాధునిక వైద్య సదుపాయాలను కోనసీమ ప్రాంత ప్రజలకు స్థానికంగానే అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని తీర్చిదిద్దారు. ముఖ్యంగా క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో పాటు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు నిపుణుల వైద్యం అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

**250 పడకల సామర్థ్యంతో ఆధునిక ఆసుపత్రి..** విస్తృతమైన వైద్య సదుపాయాలతో 250 పడకల సామర్థ్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేందుకు అధునాతన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)ను అందుబాటులో ఉంచారు. 24 గంటల అత్యవసర వైద్య సేవలతో పాటు అంబులెన్స్ సదుపాయం కూడా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన పరీక్షలు, వైద్య నిపుణుల సంప్రదింపులు, చికిత్స తదితర సేవలను సమన్వయంతో అందించేలా ఆసుపత్రి వ్యవస్థను రూపొందించారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో సమయం ఎంతో కీలకం కావడంతో రోగులకు వీలైనంత త్వరగా అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**క్యాన్సర్ చికిత్సకు ప్రత్యేక క్యాన్సర్ కేర్ సెంటర్..** కోనసీమ ప్రాంతంలో క్యాన్సర్ సంబంధిత ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో క్యాన్సర్ చికిత్సకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారు. ఆసుపత్రిలో ప్రత్యేక క్యాన్సర్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో వారియన్ యూనిక్ మిషన్ సాంకేతికత ఆధారిత రేడియేషన్ థెరపీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ వంటి విభాగాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. క్యాన్సర్ నిర్ధారణ నుంచి చికిత్స వరకు అవసరమైన వైద్య సేవలను సమగ్రంగా అందించేందుకు ఈ విభాగాన్ని రూపొందించారు. దీనిలోక్యాన్సర్ చికిత్స కోసం కోనసీమ నుంచి ఇతర మహానగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించడంతో పాటు, స్థానికంగా నిపుణుల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఆసుపత్రి ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా పేర్కొంటున్నారు.

**గుండె వైద్యానికి అధునాతన క్యాథ్‌ల్యాబ్..** కార్డియాలజీ విభాగంలో ఆధునిక క్యాథ్‌ల్యాబ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఇంటర్వెన్షనల్ కార్డియాక్ కేర్‌తో పాటు గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్డియాక్ సర్జరీలకు సంబంధించిన వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్యం అందించడం అత్యంత కీలకమైన నేపథ్యంలో 24 గంటల అత్యవసర సేవలతో కార్డియాక్ కేర్‌ను సమన్వయం చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు.

**రోబోటిక్ సర్జరీ నుంచి న్యూరో సర్జరీ వరకు..** ఆధునిక శస్త్రచికిత్సా విధానాలకు కూడా ఆసుపత్రిలో ప్రాధాన్యం కల్పించారు. రోబోటిక్ సర్జరీ, లాపరోస్కోపిక్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఆర్థోపెడిక్స్ సర్జరీ, జనరల్ సర్జరీ వంటి విభాగాల్లో వైద్య సేవలు అందించేందుకు సదుపాయాలను ఏర్పాటు చేశారు. అవసరాన్ని బట్టి ఆధునిక వైద్య సాంకేతికతను వినియోగిస్తూ చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులను ఒకే ఆసుపత్రిలో అందుబాటులో ఉంచడం ద్వారా రోగులకు సమగ్ర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

**అన్ని ప్రధాన వైద్య విభాగాలు ఒకే చోట..** కార్డియాలజీ, క్యాన్సర్ కేర్‌తో పాటు గ్యాస్ట్రోఎంటరాలజీ, నెఫ్రాలజీ, డయాలసిస్, యూరాలజీ, పల్మనాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ తదితర విభాగాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు అవసరమైన వైద్య నిపుణుల సేవలను ఒకే ఆసుపత్రిలో పొందే అవకాశం కోనసీమ ప్రజలకు లభించనుంది. ఒక విభాగానికి వెళ్లిన రోగికి అవసరాన్ని బట్టి ఇతర వైద్య విభాగాల నిపుణుల సేవలను కూడా సమన్వయంతో అందించే విధంగా ఆసుపత్రి సేవలను రూపొందించారు.

**రూ.2,499కే మాస్టర్ హెల్త్ చెకప్..** ప్రస్తుత జీవనశైలిలో అనేక ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తిస్తే వాటిని నియంత్రించుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలపై అవగాహన పెంచడంతో పాటు అందుబాటు ధరల్లో వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీలను అందిస్తున్నారు. మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీని రూ.2,499కే అందిస్తున్నారు. ఇందులో సీబీపీ, కిడ్నీ పనితీరు పరీక్షలు, సీరమ్ ఎలక్ట్రోలైట్స్, లివర్ ఫంక్షన్ టెస్ట్, పీపీబీఎస్, లిపిడ్ ప్రొఫైల్, సీయూఈ, ఈసీజీ, థైరాయిడ్ ప్రొఫైల్, ఛాతీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ హోల్ అబ్డామెన్, బ్లడ్ గ్రూపింగ్‌తో పాటు ఫిజీషియన్ కన్సల్టేషన్ వంటి సేవలు ఉన్నాయి.

**రూ.1,199కే పల్మనరీ చెకప్..** ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలనుకునేవారి కోసం పల్మనరీ చెకప్ ప్యాకేజీని రూ.1,199కే అందిస్తున్నారు. ఇందులో ఛాతీ ఎక్స్‌రే, ఎఫ్‌బీఎస్, సీబీపీ, పీఎఫ్‌టీ పరీక్షలతో పాటు పల్మనాలజిస్ట్ కన్సల్టేషన్ ఉంటుంది.

**రూ.1,399కే కిడ్నీ చెకప్..** కిడ్నీ ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు కిడ్నీ చెకప్ ప్యాకేజీని రూ.1,399కే అందిస్తున్నారు. ఇందులో ఎఫ్‌బీఎస్, సీరమ్ క్రియాటినిన్, యూరిక్ యాసిడ్, సీబీపీ, బ్లడ్ యూరియా, సీయూఈ, అల్ట్రాసౌండ్ అబ్డామినల్ స్కానింగ్‌తో పాటు నెఫ్రాలజిస్ట్ కన్సల్టేషన్ ఉంటుంది.

**రూ.1,199కే స్టోన్ చెకప్..** మూత్రపిండాలు, మూత్ర నాళాల్లో రాళ్ల సమస్యను గుర్తించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన స్టోన్ చెకప్ ప్యాకేజీని రూ.1,199కే అందిస్తున్నారు. ఇందులో ఎఫ్‌బీఎస్, సీరమ్ క్రియాటినిన్, యూరిక్ యాసిడ్, సీబీపీ, బ్లడ్ యూరియా, సీయూఈ, అల్ట్రాసౌండ్ అబ్డామినల్ స్కానింగ్‌తో పాటు యూరాలజిస్ట్ కన్సల్టేషన్ ఉంటుంది.

**రూ.1,199కే షుగర్ చెకప్..** మధుమేహాన్ని ముందుగానే గుర్తించేందుకు షుగర్ చెకప్ ప్యాకేజీని రూ.1,199కే అందిస్తున్నారు. ఇందులో హెచ్‌బీ, ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్, హెచ్‌బీఏ1సీ, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలతో పాటు ఫిజీషియన్ కన్సల్టేషన్ ఉంటుంది.

**రూ.1,999కే ప్రోస్టేట్ చెకప్..** పురుషుల ప్రోస్టేట్ ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు ప్రత్యేక ప్రోస్టేట్ చెకప్ ప్యాకేజీని రూ.1,999కే అందిస్తున్నారు. ఇందులో హెచ్‌యూబీ/పీవీఆర్ అల్ట్రాసౌండ్ స్కానింగ్, సీరమ్ క్రియాటినిన్, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, సీరమ్ పీఎస్ఏ (టోటల్) పరీక్షలు ఉన్నాయి.

**24 గంటల అత్యవసర సేవలు.. ఆధునిక పాథాలజీ ల్యాబ్..** అత్యవసర వైద్య సేవలతో పాటు రోజువారీ వైద్య అవసరాలకు అనుగుణంగా ఆధునిక పాథాలజీ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేశారు. 24 గంటల ఎమర్జెన్సీ, అంబులెన్స్ సేవలు అత్యవసర సమయాల్లో ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులో ఉంచారు. వైద్య పరీక్షల నుంచి నిపుణుల సంప్రదింపులు, చికిత్స వరకు అవసరమైన సేవలను ఒకే ప్రాంగణంలో అందించేలా సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఆధునిక వైద్య పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, అత్యవసర సేవలు, డయాగ్నస్టిక్ సదుపాయాలతో ఆసుపత్రిని తీర్చిదిద్దారు.

**కోనసీమలో వైద్య రంగంలో కొత్త అధ్యాయం..** కోనసీమ ప్రాంత ప్రజలకు అధునాతన వైద్య సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సూర్య గ్లోబల్ హాస్పిటల్ ప్రారంభం కోసం స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు, ఆధునిక శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్యం అందుబాటులోకి రావడం ద్వారా ఈ ప్రాంత వైద్య రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి. అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆసుపత్రి ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో, ఆసుపత్రి యాజమాన్యం ప్రారంభ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను చేపడుతోంది. కోనసీమలో అత్యాధునిక వైద్య సాంకేతికతతో కూడిన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు కొత్త చిరునామాగా సూర్య గ్లోబల్ హాస్పిటల్ నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవడంతో పాటు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను తొలిదశలో గుర్తించే అవకాశం ఉంటుందని ఆసుపత్రి యాజమాన్యం ప్రజలకు సూచిస్తోంది. మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కోనసీమలోనే ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఈ ప్రాంత ప్రజలకు వైద్యపరంగా ఒక ముఖ్యమైన మార్పుగా నిలవనుంది.

# చేనేత వస్త్ర వైభవం.. ఇండియన్ సిల్క్ గ్యాలరీ

● 14 రాష్ట్రాల కళాకారుల అత్యద్భుత డిజైన్లకు వేదిక ● ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు అందుబాటులో ● జిల్లా వస్త్ర ప్రియులు ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలి ● కళను గౌరవిద్దాం.. మన సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్దాం ● జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ




**విజయవాడ,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** భారతీయ వస్త్ర సంప్రదాయం, కళాత్మకతకు ప్రతీకగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిలుస్తుందని.. 14 రాష్ట్రాల హస్తకళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుతమైన డిజైన్లకు ఇది సరైన వేదిక అని జెడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పోను బుధవారం గద్దె అనూరాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ చేనేత, పట్టు వస్త్ర సంపదకు పుట్టినిల్లుగా నిలిచిందని.. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన కాటన్, పట్టు వస్త్ర సంప్రదాయాల విశిష్టత ఉండటం మనకు గర్వకారణమని, భారతీయ నేత కళాకారుల అపూర్వ నైపుణ్యానికి, మన సంస్కృతి వైభవానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి చీర వెనుక నేతన్నల శ్రమ, కళాత్మకత, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం దాగి ఉందన్నారు. ఉప్పాడ జాంధాని, ఉత్తర్‌ప్రదేశ్‌లోని బెనారస్ సిల్క్, రాజ్‌కోట్ పటోలా, పోచంపల్లి ఇక్కత్, బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్, గద్వాల్ వంటి దేశంలోని ప్రసిద్ధ చేనేత, పట్టు వస్త్రాలు భారతీయ నేత కళా వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. ఈ అరుదైన, నాణ్యమైన వస్త్రాలను ఒకే వేదికపై నగరవాసులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లకుండానే భారతీయ పట్టు, చేనేత వైవిధ్యాన్ని ఒకేచోట వీక్షించి, తమకు నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసేందుకు ఈ ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో చక్కటి అవకాశాన్ని కల్పిస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని గద్దె అనూరాధ తెలిపారు

**చేనేతను ఆదరిద్దాం.. కళాకారుల శ్రమను గౌరవిద్దాం..** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవాన్ని తమ చేతివృత్తితో సజీవంగా ఉంచుతూ తరతరాలకు అందిస్తున్న చేనేత కళాకారులు మన దేశ సాంస్కృతిక వారసత్వానికి నిజమైన వారసులనీ.. కాలానుగుణంగా ఎన్నో సవాళ్లు ఎదురైనా తమ కళా నైపుణ్యాన్ని, సంప్రదాయాలను కాపాడుకుంటూ అద్భుతమైన వస్త్రాలను రూపొందిస్తున్న వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. చేనేత కళాకారులకు మనం అందించే నిజమైన గౌరవం వారి ఉత్పత్తులను ఆదరించడమేమని అన్నారు. అందువల్ల భారతీయ కళా వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు భద్రంగా అందించడంలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు.

**ఈ నెల 16 నుంచి 21 వరకు గ్యాలరీ:** ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఈ నెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అలరిస్తుందని ఎక్స్‌పో నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. చందేరి, మహేశ్వరి, కోట, రాజ్‌కోట్ పటోలా.. ఇలా వివిధ ప్రాంతాల ప్రత్యేక డిజైన్ల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ప్రజలకు అందుబాటులో ఉంటుందని, కుటుంబ సమేతంగా వచ్చి భారతీయ చేనేత, పట్టు వస్త్రాల వైవిధ్యాన్ని వీక్షించి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. దసరా, దీపావళి, వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలకు అనువైన పట్టు చీరలు, చేనేత వస్త్రాలు, డ్రెస్సు మెటీరియల్స్, తదితర ఉత్పత్తులు విస్తృతంగా ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అన్ని వస్త్రాలను నేరుగా నేత కళాకారులు, సహకార సంఘాలు, ప్రామాణిక తయారీదారులే ప్రదర్శిస్తుండటం వల్ల నాణ్యతతో పాటు సరసమైన ధరల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వినియోగదారులు స్వచ్ఛమైన పట్టు వస్త్రాలను నమ్మకంగా కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో అవుట్ డోర్ అడ్వర్టైజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం.మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రావయోలెట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం




**గుంటూరు,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** ఎలక్ట్రిక్ పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్ల తయారీ సంస్థ అల్ట్రావయోలెట్ ఆటోమోటివ్ నగరంలో కొత్త యూవీ స్పేస్ స్టేషన్ (ఎక్స్‌పీరియన్స్ సెంటర్)ను ప్రారంభించింది. డీలర్ ఆర్ఆర్ మొబిలిటీ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా అల్ట్రావయోలెట్ ఎక్స్–47 క్రాస్ఓవర్, ఎఫ్77 మోటార్‌సైకిళ్లు గుంటూరు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కంపెనీ తెలిపింది. వినియోగదారులకు సమగ్ర బ్రాండ్, యాజమాన్య అనుభవాన్ని అందించేలా యూవీ స్పేస్ స్టేషన్‌ను రూపొందించారు. వ్యక్తిగతీకరించిన టెస్ట్ రైడ్‌లు, ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల సంప్రదింపులు, ప్రత్యేక సేవా మద్దతు, అసలైన విడిభాగాలు, మోటార్‌సైకిల్ యాక్సెసరీలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఎక్స్–47, ఎఫ్77 మోడళ్లలో 40.2 హెచ్‌పీ శక్తి, 100 ఎన్ఎం టార్క్, 10.3 కిలోవాట్‌అవర్ బ్యాటరీ ఉన్నాయి. ఇవి 0–60 కిలోమీటర్ల వేగాన్ని 2.8 సెకన్లలో అందుకోగలవని కంపెనీ తెలిపింది. ఐడీసీ ధృవీకరించిన గరిష్ఠంగా 323 కిలోమీటర్ల రేంజ్ అందిస్తాయని పేర్కొంది. ఎక్స్–47లో 77 గిగాహెర్ట్జ్ రియర్ రాడార్, బ్లైండ్–స్పాట్ డిటెక్షన్, లేన్–ఛేంజ్ అసిస్ట్, ఓవర్‌టేక్ అలర్ట్, రియర్–కొలిజన్ వార్నింగ్ వంటి అధునాతన ఫీచర్లు ఉన్నాయి. అల్ట్రావయోలెట్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ నారాయణ్ సుబ్రమణియం మాట్లాడుతూ గుంటూరులో కేంద్రం ప్రారంభించడం ద్వారా ప్రాంతీయ రైడర్లు, ఔత్సాహికులకు తమ సాంకేతికత, ఇంజినీరింగ్, పనితీరును మరింత చేరువ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అల్ట్రావయోలెట్ వీపీ (సేల్స్ అండ్ సేల్స్ ట్రాన్స్‌ఫర్మేషన్) డి.యూ. వెంకట రామన్, ఆర్ఆర్ మొబిలిటీ ప్రొప్రైటర్ ముప్పళ్ల రోహిత్, అల్ట్రావయోలెట్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (డీలర్ డెవలప్‌మెంట్) కె. శ్రీధర్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కోడెల కి ఘన నివాళ్ళు అర్పించిన తెలుగు తమ్ముళ్లు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ స్పీకర్ దివంగత డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ బలోపేతంపై, రాబోయే కార్యక్రమాలపై పలువురు నేతలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలు గ్రామాల నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల వెంకట సీతారామయ్య మాట్లాడుతూ దివంగత కోడెల శివప్రసాద్ తెలుగుదేశం పార్టీకి ఒక మూలస్తంభం లాంటి వారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన అందించిన సేవలు మరువలేనివి. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమ స్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి పోలంపల్లి డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ మాజీ జెడ్ పిటిసిలు గజ్జి కృష్ణ మూర్తి, కాకాని శ్రీనివాసరరావు అధికార ప్రతినిధి నలమోలు శివ రామ ప్రసాద్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్,మహిళా స మై ఖ్య నాయకురా లు కర్ల కోటేశ్వరి జిల్లేపల్లి సుదీర్ బాబు జామ అనం దరావు కర్ల నాగేశ్వరరావు మాదినేని విక్రమ్ వెంక ట్రావ్ శివా లంగడపాటి ప్రవీణ్ నల్లపు నేని కొండ,పూర్ణ చంద్ర రావు కొలిపాక బ్రాహ్మం కంభం చిరంజీవి ముళ్లపాటి ప్రసాద్ మాస్టర్ మహమ్మద్ అజాద్ చింతల పాండవులు జిల్లేపల్లి ప్రభాక ర్ ముళ్లపాటి రాము ముళ్లగిరి రాంబాబు కనపర్తి శ్రీను బాడిశా చిన్న మీరయ్య మండల పార్టీ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 8 వేలు పలికిన వినాయకుని చేతిలో లడ్డు..



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** గణేష్ ఉత్సవాలల్లో భాగంగా వినాయకుని చేతిలోని లడ్డు 8 వేలు రూపాయల ధర పలికింది పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామ ముత్యాలమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుని చేతిలోని లడ్డుకు వేలంపాట నిర్వహించగా ముత్యాలమ్మ యూత్ కమిటీ వారు 8 వేల రూపాయలకు పాడి లడ్డును దక్కించుకున్నారు, స్వామివారి నిమజ్జోత్సవం పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరించిన వివిధ రకాల పూలతో తయారుచేసిన వేదికపై స్వామివారిని ఉంచి ఊరేగించారు, ఈ సందర్భంగా స్వామివారిని రంగు రంగు పూలమాలల తోను విద్యుత్ దీపాలతోనూ సుందరంగా అలంకరించగా, స్వామి వారు కమనీయంగా దర్శనం ఇస్తూ భక్తుల హారతులను స్వీకరిస్తూ, సన్నాయి మేళం పురోహితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తులు , యువకుల కేరింతల మధ్య స్వామి వారి ఊరేగింపు పురవీధులలో సాగింది, ఈ సందర్భంగా భక్తులు పాడి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకొన్నారు ఈ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు, భక్తులు పాల్గొన్నారు దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు అనంతరం స్వామివారిని వేదాద్రి లోని కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు..

# పెద్దాపురం మరిడమ్మ వారి హుండీ ఆదాయం రూ 6.50లక్షలు




**పెద్దాపురం,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం హుండీల లెక్కింపు చేశారు. 17-08-2026 నుండి . 16-09-2026 వరకు 30 రోజుల మధ్యకాలంలో భక్తులు అమ్మవారికి సమర్పించిన హుండీ కానుకలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చింతపల్లి శ్రీ హర్ష, చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు,భక్త మండలి సభ్యులు,ఆలయ సిబ్బంది,పోలీసు శాఖ, పెద్దాపురం వారి సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించడం జరిగింది. ఆదాయ వివరాలు.. హుండీ ఆదాయం: రూ.6,21,222/- అన్నదానం ఆదాయం: రూ.29,604/- మొత్తం ఆదాయం: రూ. 6,50,826/- కానుకల వివరాలు. బంగారం: 20 గ్రాములు 050 మిల్లీ గ్రాములు, వెండి: 1 కిలో 510 గ్రాములు..హుండీలు తెరిచే కార్యక్రమాన్ని వి.వి. పల్లంరాజు, జె.వి.ఓ.,కాకినాడ, తనిఖీదారు వి. ఫణీంద్ర కుమార్, కె. లక్ష్మణ్ , గ్రేడ్--2, కాకినాడ, 2 టౌన్ శ్రీ నూకాలమ్మ అమ్మవారి టెంపుల్ ఈఓ,పెద్దాపురం గ్రూపు టెంపుల్స్ ఈఓ కె. జగదీశ్వరరావు పర్యవేక్షించారు.

# గూడూరు లో పోషక మాసోత్సవం పాల్గొన్న ఎంపీపీ మధు



**పెడన,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరులో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి సౌజన్యంతో సీడీపీఓ గ్లోరి ఆధ్వర్యంలో బుధవారం మండల వెలుగు కార్యాలయం లో నిర్వహించబడిన 9 వ జాతీయ పోషక మాసం కార్యక్రమం నిర్వహించారు. గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు జడ్పీటీసీ వేములసురేష్ రంగబాబు లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారుఈ కార్యక్రమం లో తహసీల్దార్ డి రాజ్యలక్ష్మి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గోపి.నాగబాబు గూడూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి విజయకుమారి తెలుగు యువత అధ్యక్షులు ఎన్ ఏ బేగ్ మల్లవోలు మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజులు టీడీపీ ప్రజాప్రతినిధి రాము ఐసీడి ఎస్ సూపర్ వైజర్ ఉషశ్రీ అంగన్వాడీ సిబ్బంది బాలింతలు మహిళలు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు..

● శ్రీ హేరంబ గణపతి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు..



**గుడివాడ,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు మూడో రోజుకు చేరుకున్నాయి. శ్రీ హేరంబ గణపతి అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజలు చేశారు. ఉత్సవాల నాలుగో రోజు గురువారం శ్రీ విరగణపతి గణపతి అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. సాయంత్రం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు జరుగుతాయని చెప్పారు చెప్పారు. బుధవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు బహుమతులను అందించారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, వికుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి, దేవస్థాన సిబ్బంది నారాయణ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఇన్‌చార్జ్‌గా నియమితులైన బొండా ఉమా కి ఘన సన్మానం

● ఆటో డ్రైవర్ల కుటుంబాలకు భద్రత, భరోసా కల్పిస్తాం, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తా -- బొండా ఉమా




**విజయవాడ,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు కి రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే కి టి.ఎన్.టి.యు.సి. సెంట్రల్ అధ్యక్షులు గరిమెల్ల చిన్నా ఆధ్వర్యంలో ఘన సన్మానం ఏర్పాటు చేసి భారీ ఎత్తున ఆటో వర్కర్స్ ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ:-ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అసంఘటిత కార్మికులు, ఆటో కార్మికులు, డ్రైవర్ సోదరులకు ఒక భరోసా, ఒక భద్రత కల్పించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా ఆటో డ్రైవర్ల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. గతంలో ఇష్టారీతిన తీసుకొచ్చిన జీవో నంబర్ 8 విషయంలో అసెంబ్లీలో స్వయంగా నేను మాట్లాడి దానిని రద్దు చేయాలని కోరాను. అలాగే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలు, సీఎన్జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. డ్రైవర్ సోదరుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క డ్రైవర్‌కు రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టాం. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తా అన్నారు. ఎండనకా, వాననకా తమ కుటుంబాలను పోషించుకుంటూ, ప్రజలను నిత్యం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేస్తున్న డ్రైవర్లకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. ఫైన్లు తగ్గించడం, అనవసర ఇబ్బందులు లేకుండా చూడడం వంటి అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. డ్రైవర్ కుటుంబాల సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. తల్లికి వందనం ద్వారా డ్రైవర్ కుటుంబాల్లోని పిల్లల చదువుకు అండగా నిలుస్తున్నాం. వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు, కుటుంబాల్లోని వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నా మన్నారు. అన్ని వర్గాల పేదలు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.. రాబోయే రోజుల్లో డ్రైవర్ సోదరులందరికీ ప్రమాద బీమా సదుపాయం కల్పించే దిశగా కూడా చర్యలు తీసుకుంటాం. దురదృష్టవశాత్తూ ఏదైనా ప్రమాదంలో ఆటో డ్రైవర్ మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచే విధంగా బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తా అన్నారు. ప్రతి ఆటో స్టాండ్‌లో డ్రైవర్లు తప్పనిసరిగా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఇప్పటికే టీ.ఎన్.టి.యూ.సీ నాయకులకు సూచించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి అవసరమైన సహాయం అందించేందుకు కూడా నేను వ్యక్తిగతంగా ముందుంటా అన్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరికీ ప్రమాదం ఎప్పుడు, ఎలా జరుగుతుందో తెలియదు. మన తప్పు వల్ల అయినా, ఎదుటివారి తప్పు వల్ల అయినా ప్రమాదాలు జరగవచ్చు. అందుకే ప్రతి డ్రైవర్‌కు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ప్రభుత్వం పరంగా చేయాల్సిన చర్యలు ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా చేయాల్సిన సహాయం వ్యక్తిగతంగా అందించేందుకు కృషి చేస్తా అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల ఉచిత యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నా నన్నారు. ఇది డ్రైవర్ కుటుంబాలకు ఎంతో భద్రతను కల్పిస్తుందన్నారు. టీ.ఎన్.టి.యూ.సీ రాష్ట్ర కమిటీ ఇన్‌చార్జ్‌గా మా అధినేత చంద్రబాబునాయుడు నన్ను నియమించారనీ,. ఆ బాధ్యతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా డ్రైవర్ సోదరుల సమస్యలను తెలుసుకుని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీ.ఎన్.టి.యూ.సీ అధ్యక్షుడు,గరిమెళ్ళ చిన్నా యూనియన్ నాయకులు, వివిధ ఆటో స్టాండ్ల అధ్యక్షులు, కార్యదర్శులు అందరితో కలిసి డ్రైవర్ సోదరుల సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేస్తున్నా మన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా డ్రైవర్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ. వారి కుటుంబ భద్రత, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తా అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టి ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్ గరిమెళ్ళచిన్నా మాట్లాడుతూ:- బొండా ఉమామహేశ్వరరావు గారు పేద కుటుంబం నుంచి వచ్చి, చిన్ననాటి నుంచే కష్టాలు, శ్రమ విలువ తెలిసిన వ్యక్తిగా ఎదిగిన నాయకుడని అన్నారు. కార్మికులు, ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులు, అంగన్‌వాడీ సిబ్బంది వంటి వివిధ వర్గాల సమస్యలను అర్థం చేసుకుని వారికి అండగా నిలుస్తున్న నాయకుడు బొండా ఉమా అని తెలిపారు. కష్టమంటే ఏమిటో తెలిసిన వ్యక్తి కాబట్టే కార్మికుల కష్టాలను తన సొంత కష్టాలుగా భావిస్తారని, అవసరమైన సమయంలో కార్మికులకు తన సొంత నిధులతో కూడా సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయని గరిమెళ్ళ చిన్నా తెలిపారు. పేదలు, కార్మికుల కోసం పనిచేస్తున్న బొండా ఉమా సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , మంత్రి నారా లోకేష్ ఆయనకు కీలకమైన బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్‌గా, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా బొండా ఉమామహేశ్వరరావు గారు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా ఆటో కార్మికులకు అండగా నిలిచారని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఆటో స్టాండ్ల ఏర్పాటుకు కృషి చేసి సుమారు 450 మంది ఆటో కార్మికులకు ఉపాధి కల్పించారని తెలిపారు. ఆటో కార్మికులు, పార్టీ కార్యకర్తలు ఏ సమస్యలో ఉన్నా తమ వెనుక బొండా ఉమా గారు ఉన్నారనే నమ్మకంతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారని, ఆయన తమకు నాయకుడిగా మాత్రమే కాకుండా అన్నలా అండగా నిలిచే వ్యక్తి అని గరిమెళ్ళచిన్నా పేర్కొన్నారు. పేదలు, కార్మికులు, కష్టజీవుల కోసం నిరంతరం పనిచేస్తున్న బొండా ఉమామహేశ్వరరావు గారికి భవిష్యత్తులో మరింత ఉన్నతమైన మంత్రివర్యులు గా బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారిని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో:- రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీ.ఎన్.టి.యూ.సీ నాయకులు ,కరణం సుబ్రహ్మణ్యం, ముని అప్పలస్వామి, గద్దల రాజేష్, నరేష్, రాజా, వెంకటకృష్ణ, రెడ్డి శివాజి, రవి, అప్పలనాయుడు మొద్దు మధు, దుర్గారావు, హరీష్, విజయ్ ఎస్, గుణదల ప్రసాద్, పాపిశెట్టి సందక సత్యనారాయణ, బెవర ఆనంద్ కృష్ణ,శివయ్య, నీలం మధు, అశోక్, ఆటో వర్కర్స్ , వివిధ ఆటో స్టాండ్ల అధ్యక్షులు, కార్యదర్శులు, ఆటో డ్రైవర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి

## మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు పిలుపు



**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం పున్నం కళ్యాణ మండపంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ గట్టి పోటీ ఇచ్చి విజయానికి కృషి చేయాలని సూచించారు.రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, సాగర్ జలాలు అందక వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బెజవాడ రాంబాబు, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఈలప్రోలు సుబ్బయ్య,రవి శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావుతో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బ్యాంకు ప్రెసిడెంట్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండపల్లి లో మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురీ సుదీష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలిపినారు. మరింత ప్రజాసేవ చేస్తూ, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రేగళ్ళ రఘునాథ్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కునాల యుగంధర్, జిల్లా మహిళమోర్చ కార్యదర్శి కరకుమల్లి సత్యవతి జిల్లా యువ మోర్చా కార్యదర్శి సంజయ్, స్వాతి, నరసింహారావు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన సదస్సు



**కోడూరు ,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ):** కోడూరు మండలం సాలెంపాలెం గ్రామంలో కోడూరు మండల వ్యవసాయ అధికారి యం శ్రీధర్ ఆధ్వర్యంలో నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమము పై అవగాహన సదస్సు నిర్వహించారుఈ కార్యక్రమానికి అవనిగడ్డ సహాయ వ్యవసాయ అధికారిని జే ఎస్ జయప్రద పాల్గొని రైతులకు ఎల్ నినో పరిస్థితుల గురించి తెలియజేశారు. నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు మరియు వరిలో అవలంభించాల్సిన సస్యరక్షణ మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.సాగు చేసిన ప్రతి పొలమును ఈక్రాప్ చేయించుకుని, ఫార్మర్ ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా తెలియజేసారు. ఈ ఖరీఫ్ 2026 ఈక్రాప్ చేయించుకొనుటకు చివరి తేదీ 30.09.2026 అని తెలియజేశారుఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ అధికారిని పీ కేజియా. డి రామతులసి మరియు రైతులు పాల్గొన్నారు.

# పేదల వెన్నంటే మెయిల్ క్రిష్ణారెడ్డి సేవలు...







**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి వెన్నంటే ఉంటున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడుకు చెందిన పురమా దుర్గకు రూ.37వేలతో జీవనోపాధిగా హోటల్ యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన దత్తాడ లీలా శివప్రసాద్‌కు రూ.49వేల విలువైన జిరాక్స్ మిషన్, జనరల్ స్టోర్ యూనిట్‌ను అందించారు. అలాగే శేరీ దగ్గుమిల్లికి చెందిన బుద్దుల నాగలక్ష్మికి గొర్రెల పెంపెకం యూనిట్ నిమిత్తం రూ.62,832ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, మాజీ ఉప సర్పంచి గరికిపాటి రాంబాబు, టీడీపీ గ్రామాధ్యక్షుడు పామర్తి సత్తిబాబు, వ్యాపార వేత్త తోట ప్రసన్నాంజనేయులు, మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. మెయిల్ సంస్థ అందిస్తున్న జీవనోపాధి సహకారంతో అర్హులైన కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కలుగుతోందని కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తెలిపారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

# హెలిప్యాడ్ వద్ద సీఎం చంద్రబాబుకు పుష్పావతి ఘన వీడ్కోలు

## మేయర్ పదవిపై సీఎంతో పుష్పావతి మంతనాలు

**తిరుపతి, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ శ్రీ వేంకటేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడంతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుగు పయనంలో ఘన వీడ్కోలు లభించింది. తిరుపతి హెలిప్యాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మాజీ ప్రాంతీయ సంచాలకురాలు వి. పుష్పావతి యాదవ్ ముఖ్యమంత్రిని కలిసి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా రానున్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మేయర్ పదవికి తనను అభ్యర్థిగా పరిగణించాలని పుష్పావతి యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆమె పేర్కొన్నారు. దీంతో తిరుపతి రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతికి వచ్చిన ముఖ్యమంత్రిని కలిసిన పుష్పావతి యాదవ్ మేయర్ పదవిపై తన అభ్యర్థిత్వాన్ని ప్రస్తావించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే మేయర్ అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం తీసుకోవాల్సి ఉంటుంది.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొని ఆయనకు వీడ్కోలు పలికారు.



# చిన్నశేష వాహనసేవలో కనువిందు చేసిన కళా వైభవం

## - 9 రాష్ట్రాల నుంచి 20 కళాబృందాలు.. 539 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు





**తిరుమల,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం జరిగిన చిన్నశేష వాహనసేవ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ మలయప్పస్వామివారు చిన్నశేష వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.వాహనసేవకు ముందు వివిధ ప్రాంతాలకు చెందిన కళాబృందాలు తమ సంప్రదాయ కళారూపాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాల్లో 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల కళాకారులు తమ ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని తిరుమలలో ఆవిష్కరించారు.శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల కళాకారులు దేవేరులతో చిన్నశేష వాహనం, భరతనాట్యం, ఒడిశీ, గరగాటం తదితర కళారూపాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ కళాబృందాలు ఎదుకుల వైభవం, కోలాటం ప్రదర్శించగా, పుదుచ్చేరి కళాకారులు ఒయ్యిల్లాట్టం ప్రదర్శించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి కళాకారుల శ్రీమద్రామాయణం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.మహారాష్ట్ర కళాకారుల దగర్ గాజా, డ్రీమ్స్, అస్సాం కళాకారుల బోర్థల్, పశ్చిమబెంగాల్ కళాకారుల ఒడిశీ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బిహు, మంజునాథ చరితం, కాళింగ నర్తన, కోలాటం, తమిళ జానపద కళారూపాలు కూడా అలరించాయి.సంప్రదాయ వస్త్రధారణ, మధురమైన సంగీతం, నృత్య విన్యాసాలతో తిరుమాడ వీధులు కళా శోభను సంతరించుకున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పాయి.

# మృతుల కుటుంబాలకు టీడీపీ నేతల పరామర్శ

## కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన విక్కుర్తి రాంబాబు

## ఔదార్యాన్ని చాటుకుని 10వేల రూపాయలను అందించిన విక్కుర్తి



**కోడూరు ,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ):**మండలంలోని సాలెంపాలెం, వేణుగోపాలపురం గ్రామాలకు చెందిన కోనేటి సాలి శివుడు, కొక్కిలిగడ్డ రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సోదరుడు విక్కుర్తి రాంబాబు, కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బండే శ్రీనివాసరావు బుధవారం ఆయా కుటుంబాలను పరామర్శించారు. ముందుగా సాలి శివుడు, రమాదేవి చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం,కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా సాలెంపాలెం గ్రామానికి చెందిన కోనేటి సాలి శివుడు కుటుంబ సభ్యులకు అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు సోదరుడువిక్కుర్తి రాంబాబు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు టీడీపీ నాయకులు తమ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన విక్కుర్తి శ్రీనివాసరావుకు సాలి శివుడు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాగిత శివప్రసాద్, గ్రామ టీడీపీ అధ్యక్షులు, పీఏసీఎస్ అధ్యక్షులు కొప్పనాతి సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అప్పికట్ల రవీంద్రబాబు, వేములపల్లి శ్రీకృష్ణ, మోకా యానాది రావు, కొప్పనాతి వెంకట సుబ్బారావు, కొప్పనాతి సాంబశివరావు, చిలకలపూడి మురళీకృష్ణ, అద్దంకి రవికృష్ణ ప్రసాద్, నాగిడి మెహర్ బాబు, నడకుదుటి శ్రీనివాసరావు, కొప్పనాతి అజయ్, మోకా నరసింహారావు, రామాను రామ్మోహన్‌రావు, పీత వెంకటరావు, కొక్కిలిగడ్డ ప్రసాద్, కొక్కిలిగడ్డ జలచంద్రుడు, బండే వెంకటేశ్వరరావు, కోట రత్నారావు కోలాబత్తున సుశీలరావు,కొప్పనాతి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట ధ్వంసం చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**నూజివీడు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** చింతలపల్లి లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామస్తుల తో కలిసి నాగళ్ళ రామయ్య చెరువును పరిశీలించడం జరిగింది. కొంతమంది భూకబ్జాదారులు చెరువు భూమి మాదే అని ఏదోరకంగా చెరువును ఆక్రమించుకోవాలని రాత్రి సమయంలో జెసిపిలతో చెరువు కట్టను ధ్వంసం చేయడం జరిగింది. ఇది తెలుసుకున్న గ్రామస్తులు అడ్డుకొని అధికారులకు తెలియపరచి, గత ఏడు మాసములుగా పోరాటాలు చేయటం జరిగింది.ఈరోజు రెవెన్యూ డిపార్ట్మెంట్,పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో వచ్చి నాగల్ల రామయ్య చెరువును సర్వే చేయడం జరిగింది. నాగాళ్ళ రామయ్య చెరువు రెవెన్యూ రికార్డుల ప్రకారంగానే ఉందని నిర్ధారించడం జరిగింది. 200 సంవత్సరాలుగా ఈ చెరువును ఆనాటి పూర్వికులు ఎంతో పటిష్టంగా ఏర్పాటు చేసి తాగునీరు సాగునీరు వాడుకుంటూ పశువుల దాహార్తిని తీర్చే విధంగా నిర్మించి న చెరువును ధ్వంసం చేయటం అన్యాయమని చాలా బాధాకరమని బక్కయ్య అన్నారు. చెరువు కట్టను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ,చెరువు కట్టను యధాప్రకారము నిర్మాణం చేయాలని బక్కయ్య డిమాండ్ చేశారు. చెరువు యధాప్రకారం పూర్తయ్యే వరకు గ్రామస్తులతో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మండలంలో చెరువులు కబ్జా జరుగుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువైందని మండియపట్టారు.భవిష్యత్తులో ఈలాంటి కబ్జాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి చెరువులను కాపాడాలని బక్కయ్య కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె పాము భవాని, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు ఫార్మర్ ఐడి పొందాలి - ఏ డి ఏ

## ఉప్పలపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది



**గుంటూరు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** రైతులందరు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొందాలని గుంటూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు అన్నారు, బుధవారం పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం లో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి నెంబర్ కలిగి ఉండాలని తెలిపినారు. ప్రతి పౌరునికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో, ప్రతి రైతుకి ఈ 11 అంకెల ఫార్మర్ ఐడి అంత ముఖ్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి సంబంధించిన పలు కార్యక్రమాలు ఫార్మర్ ఐడి ద్వారానే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఫార్మర్ ఐడి కనుక లేకపోతే రాబోయే రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయటం, అలానే పీఎం కిసాన్ నగదు ఇలాంటివన్నీ ఆగిపోయే అవకాశం ఉంది కావున ప్రతి రైతు సంబంధిత రైతు సేవా కేంద్రమునకు వెళ్లి ఫార్మర్ ఐడి పొందగలరని తెలిపినారు. తరువాత ప్రభుత్వం కొత్తగా రైతులకు తెచ్చిన ఏపీ ఎయిమ్స్ యాప్ ని ఇన్స్టాల్ చేసుకుని వ్యవసాయానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. వరి పంటలో వచ్చు తెగుళ్లు, పురుగులు గురించి వివరించారు, ముఖ్యంగా వరిలో భాశ్వరం ఎరువులు పై పాటుగా వేయ వద్దని తెలిపారు, వరిలో వచ్చు అగ్గితేగులు, పాముపొడ తెగులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు,ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు వేసిన పంట మొత్తాన్ని ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలని తెలిపినారు. ఇప్పటికే రైతులకు ఈ క్రాప్ బుకింగ్ 95 శాతం పూర్తి అయినది అని,ఆ మిగిలిన ఐదు శాతం మంది రైతులు కూడా త్వరగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని తెలిపినారు,

# సర్కిలపేటలో భక్తిశ్రద్ధలతో వి హెచ్ పి సత్సంగం--భజన కార్యక్రమం



**పెడన సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో సర్కిలపేటలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం సత్సంగం భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 32 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని భజనలు సత్సంగంలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి గీతాలు ఆలపిస్తూభక్తి ధార్మిక చైతన్యం సామాజిక ఐక్యతను పెంపొందించే అంశాలపై సత్సంగం నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు కృష్ణా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలను లక్కీ డిప్‌లో ఎంపికైన లలితకు ఆలయ ధర్మకర్త జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం అందజేశారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం అయ్యప్ప ఆలయ పూజారి శేషు తదితరులు పాల్గొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని భజనలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.గ్రామీణ ప్రాంతాల్లో సత్సంగాలు భజనలు వంటి కార్యక్రమాల ద్వారా భక్తి భావనతో పాటు సామాజిక ఐక్యత ధార్మిక చైతన్యం పరస్పర సోదరభావాన్ని పెంపొందించేందుకు కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఏపీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ ను పరామర్శించిన వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాల కోటయ్య అస్వస్థతతో మణిపాల్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న సమాచారం అందుకున్న ఎన్ఆర్ఐ గిరిబాబు వల్లభనేని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పగలనక రాత్రనక ఎండనక వాననక చలి అనక ప్రభుత్వ పరంగా విధులు నిర్వహించే విషయంలో ఆయన ముందుంటారని త్వరితగతిన ఆయన కోలుకోవాలని ఆయురారోగ్యాలను ఆ దేవదేవుడు ప్రసాదించాలని తాను కోరుకుంటున్నారని మీడియా సమావేశంలో తెలియజేశారు.

# సబ్-కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం



**నూజివీడు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు లో సబ్-కలెక్టర్ కార్యాలయంలో నూజివీడు డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, సేవల నాణ్యత, నిర్ణీత గడువులో సేవల అందజేత, పెండింగ్ దరఖాస్తులు మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూజివీడు సబ్-కలెక్టర్ బొల్లిపల్లి వినుత్న, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూప్రజలకు అందిస్తున్న రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, ప్రజలకు అనుకూలంగా అందించాల్సిన అవసరాన్ని సబ్-కలెక్టర్ వివరించారు. సచివాలయాల ద్వారా అందుతున్న కేటగిరీ-ఏ మరియు కేటగిరీ-బి రెవెన్యూ సేవలు, వాటికి నిర్దేశించిన ఎస్ఎల్ఏ గడువులు, సంబంధిత అధికారుల బాధ్యతలు మరియు దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కేటగిరీ-ఏ సేవలు కౌంటర్ వద్దనే తక్షణం అందించే విధంగా ఉండగా, కేటగిరీ-బి సేవలు సంబంధిత రెవెన్యూ అధికారుల పరిశీలన మరియు ఆమోదంతో నిర్ణీత ఎస్ఎల్ఏలో పరిష్కరించాల్సి ఉంటుందని వివరించారు.భూ సంబంధిత సమస్యలైన ఎఫ్-లైన్, భూమి విస్తీర్ణ సవరణ, ఆన్‌లైన్ సబ్-డివిజన్, అడంగల్ సవరణ, నోషనల్ ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు, 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగింపు, మ్యుటేషన్, వెబ్‌ల్యాండ్‌లో సర్వే నంబర్ పోర్టింగ్, కోరిలేషన్, డిస్ప్యూట్ రిజిస్టర్ తదితర సేవలకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ, రికార్డుల పరిశీలన మరియు తదుపరి చర్యలపై సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో కేవలం దరఖాస్తును ముగించడం కాకుండా, సమస్య వాస్తవంగా పరిష్కరించబడిందా లేదా అనే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కార అనంతరం పౌరుల అభిప్రాయం, ఐవిఆర్ఎస్ కాల్స్, క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్, ఇతర పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా సేవల నాణ్యతను పరిశీలించే అవకాశం ఉన్నందున ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని తెలిపారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, దరఖాస్తుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యను తెలుసుకోవడం, అవసరమైన వివరాలను స్పష్టంగా తెలియజేయడం, తగిన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం, అనవసరంగా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించడం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.ప్రజలకు అందాల్సిన సేవల్లో ఎటువంటి జాప్యం, నిర్లక్ష్యం లేదా అనవసరమైన కార్యాలయ చుట్టూ తిప్పడం ఉండకూడదని, తమ పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే రెవెన్యూ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సబ్-కలెక్టర్ సూచించారు.సమావేశంలో రెవెన్యూ అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, విఎస్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.